స్థాపితం 1926

The Largest Circulated Telugu Daily from the Capital

రిజిస్టర్ నెం. ఎ

గోలకొండ పత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి, ఎం.ఏ

సంపుటి 17 సంచిక 161 • హైదరాబాదు 18—6—1964 గురువారం • 4 పేజీలు 7 పైసలు

గోలకొండ పత్రిక చందా రేట్లు

సంవత్సరానికి	రు.	27-00
అర్ధ సంవత్సరానికి	,,	14-00
3 నెలలకు	,,	7-00
విడికాపీ	7	నయాపైసలు
ఆదివారం సంచిక	10	,,

మూడు నెలలకు తక్కువ చందా తీసుకోబడదు

హౌసింగ్ బోర్డుకు ఎనమండుగురు సభ్యుల నియామకం

హైదరాబాద్, జూన్ 17: ఆంధ్రప్రదేశ్ హౌసింగ్ బోర్డు సభ్యులుగా ఎనిమిది మంది నియమింపబడినారు. వీరిలో ముగ్గురు శాసనసభ్యులు. ఈ బోర్డు అధ్యక్షులు శ్రీ హోర్డికర్. హౌసింగ్ బోర్డుకు క్రొత్తగా నియమింపబడిన సభ్యులివీరు - కె. వి. నారాయణరెడ్డి, జలగం వెంగళరావు, సి. హెచ్. పి మూర్తిరాజు (ఎం.ఎల్.ఎ.లు) మువ్వన రామారావు పెద్దాపురం మున్సిపాలిటీ, చైర్మన్, హాజీమహ్మద్ రహమతుల్లాకడప మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డైరెక్టర్. ప్లానింగ్ డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్ (బిల్డింగ్స్) పబ్లిక్ హెల్త్.

సహకార రంగాన్ని పటిష్ఠం చేయడానికి సర్వతోముఖ కృషి

సహకార సంఘాల రిజిస్ట్రార్ల సమావేశం నిర్ణయాలు

హైదరాబాద్, జూన్ 17

సహకార మార్కెటింగు, ప్రాసెసింగు, సహకారవ్యవసాయం, సహకార ఋణాలు, సహకార విద్య, శిక్షణలను పటిష్ఠం చేయడానికి నగరంలో జరుగుతున్న సహకారసంఘాల రిజిస్ట్రార్ల వార్షిక సమావేశం అనేక ముఖ్యమైన సిఫార్సులు చేసింది. ఈసమావేశం నేటితో ముగిసింది.

ప్రభుత్వ వ్యాపారం, ఆహార ధాన్యాల సేకరణ పథకాల విషయంలో సహకార సంఘాలనే ప్రభుత్వ ఏకైక ఏజెంట్లుగా వినియోగించుకోవాలని ఈ సమావేశం సిఫార్సు చేసింది. ప్రభుత్వము యొక్క ధాన్యసేకరణ కలాపాలు సహకార మార్కెటింగ్ సంఘముల ద్వారానే జరగాలనీ, వాటికి సరసమయిన కమిషన్ యివ్వాలని కూడా సిఫార్సు చేశారు.

సహకార మార్కెటింగ్ అభివృద్ధిని గురించి పరిశీలనలు జరపడానికి ఉన్నతాధికారాల సంఘాన్ని నెలకొల్పాలని సిఫార్సు చేస్తూ ఆ అభివృద్ధి సమర్థవంతముగా సర్వతోముఖంగా కొనసాగడానికి కొన్ని నిర్దుష్టమయిన చర్యలను సూచించారు.

మార్కెటింగ్ సహకార సంఘాల సభ్యుల సరుకులను విక్రయించే సందర్భంలో ఆసంఘాలకు అమ్ముకం పన్ను మినహాయింపు సౌకర్యం మంజూరు చేసే విషయాన్ని రాష్ట్రప్రభుత్వాలు పరిశీలించాలని, ధాన్యం, నియ్యము వ్యాపారం విషయంలో విధించే లెవీ కూడా మినహాయించాలని ఈ సమావేశం మరొక సిఫార్సు చేసింది.

మార్కెటింగ్ సంఘాలు తమసభ్యుల నుంచి నేరుగా డబ్బిచ్చి కొనడానికిగాను రాష్ట్ర మార్కెటింగుసంఘం స్థాయిలో ప్రత్యేకధరల రక్షణ నిధిని ప్రభుత్వం విరాళం ఇవ్వాలని సిఫార్సు చేసింది.

ప్రాసెసింగు సంస్థలు

వ్యవసాయ ప్రాసెసింగు యూనిట్లకు లైసెన్సులు మంజూరు చేయడములో సహకార ప్రాసెసింగు సంఘాలకు ప్రాధాన్య మివ్వాలని ఈ సమావేశం సిఫార్సుచేసింది. సహకార ప్రాసెసింగు సౌకర్యాల పెంపుదలకూ ప్రతి తాల్లాకూ సమగ్ర ప్రణాళికను రూపొందించాలని కూడా ఈసమావేశం సిఫార్సు చేసింది- సహకార రంగములో ఎరువులూ, క్రిమిహర కౌషధాలఉత్పత్తి సంస్థలను కూడా యిప్పుడు నెలకొల్పవచ్చునని ఈ సమావేశం అభిప్రాయపడింది.

సహకార వ్యవసాయ క్షేత్రాలు

తృతీయ పంచవర్ష ప్రణాళిక మొదటి మూడు సంవత్సరాలలోనూ సహకార వ్యవసాయ క్షేత్రాల స్థాపన కార్యక్రమం సాధించిన పురోగతిని ఈ సమావేశం సమీక్షించింది. ఈకార్యక్రమము మరింత సమర్థంగానూ, ఫలప్రదంగానూ అమలు జరిగేందుకు చర్యలు తీసుకోవాలని సూచించింది. సహకార వ్యవసాయ క్షేత్రాల పథకము విజయము వ్యవసాయోత్పత్తి పెరుగుదలపైన వ్యవసాయ రంగంలో శాస్త్రీయ పద్ధతులను అనుసరించడముపై ఆధారపడి ఉంటుంది కాబట్టి వ్యవసాయ, పశుపోషణ శాఖల సిబ్బంది సహకారవ్యవసాయ క్షేత్ర కార్యక్రమ నిర్వహణలో ఇతోధికముగా పాల్గొనేటట్లు చూడాలని యీ సమావేశం సూచించింది. సహకార వ్యవసాయ క్షేత్రాలను యేర్పాటు చేసే కార్యక్రమం క్లిష్టమయినదనీ, యీ కార్యక్రమ నిర్వహణకు ఇతోధికంగా శ్రద్ధవహించాలనీ, మరిన్ని హెక్టేరులాన్ని వినియోగించాలనీ ఈ సమావేశం అభిప్రాయం. సహకార వ్యవసాయ క్షేత్రాల కార్యక్రమం ప్రాతిపదిక లక్ష్యాలను సుస్పష్టముగా నిర్వచించాలని కూడా ఈ సమావేశం సూచించింది. దొంగ సహకార సంఘాలను త్వరలో రద్దుచేయవలసిన అవసరాన్ని, క్రొత్తగా అటువంటిసంఘాలు రిజిస్టరుకాకుండా చూడవలసిన అవసరాన్ని ఈసమావేశం గుర్తించింది-

సహకార రంగము నిలకడయిన వేగంతో నిర్ణయించటానికి రాష్ట్రప్రభుత్వాలు కొన్నిసూత్రాలను నిర్ణయించాలని ఈ సమావేశం సిఫారసు చేసింది. సహకారోద్యమములో ప్రజాస్వామ్య లక్షణాలు నిజాయితీ పరిరక్షణకు గాను సహకార సంస్థలపై వ్యాపారస్థుల ప్రాభవము తగ్గించటానికి వెంటనే తగిన చర్యలు తీసుకోవాలని గూడా ఈసమావేశం భావించింది.

సన్నకారు రైతులకు అప్పులు

దేశములో సన్నకారు రైతులకు ఈ సహకార సంఘాలనుంచి తగినంతగా అప్పులు లభ్యపడటలేదని ఈ సమావేశము తలంచింది. అటువంటి సన్నకారు రైతులకు సహకార సంఘాలు తగినంతగా అప్పులు ఇవ్వాలనీ అందుకుగాను సహకార సంఘాలకు తగిన రిజర్వులు సమకూర్చుట అవసరమనీ, ఈ సమావేశము భావించింది

సహకార విషయాలలో శిక్షణ సహకార విద్య

రాష్ట్ర సహకారసంఘాలతో సంప్రదించి భారతదేశపు జాతీయ సహకార సంఘం, సహకార సంఘాల సభ్యుల విద్యావిషయమై తయారుచేసిన పథకాన్ని (రివైజ్డ్ పథకాన్ని) ఏవైన రాష్ట్రాలు ఇంకా అమలుపరచకుండా వున్నట్లయితే ఆ రాష్ట్రాలు వెంటనే దాన్ని అమలుపరచాలని ఈ సమావేశము సిఫారసు చేసింది- ఈ పథకాన్ని భారతప్రభుత్వం సమ్మతించింది.

నేడే కేంద్రమంత్రి శ్రీ సంజీవరెడ్డి రాక

హైదరాబాద్, జూన్ 17

రేపు ఢిల్లీ నుండి కేంద్ర ఉక్కు గనుల మంత్రి శ్రీ ఎస్. సంజీవరెడ్డి హైదరాబాద్ వస్తున్నారు.

రాష్ట్ర ముఖ్యమంత్రి బ్రహ్మానంద రెడ్డి ఇతరమంత్రులు ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు జి. బ్రహ్మయ్య నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఎం. సత్యనారాయణ మేయర్ బనారసీలాల్ గుప్త కార్పొరేటర్లు మండల కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు కార్యదర్శులు ఇతరులు బేగంపేట విమానాశ్రయంలో శ్రీ సంజీవరెడ్డికి ఘన స్వాగతం ఇస్తారు. హైదరాబాద్ లో శ్రీ సంజీవరెడ్డి ముఖ్యమంత్రి అతిథిగా ఉంటారు.

శ్రీ సంజీవరెడ్డి మరునాడు కర్నూలుకు అక్కడినుండి అనంతపురానికి వెళ్ళుతారు. జూన్ 22 న తిరుపతి వెళ్లగలరు. 23 న తేదీన శ్రీశైలానికి వెళ్ళి అక్కడినుండి వీరు హైదరాబాద్‌కు తిరిగివస్తారు, అదేరోజు రాత్రి ఢిల్లీకి వెళ్ళిపోతారు.

భీమడోలులో 16 ఇళ్లు దగ్ధం

తాడేపల్లిగూడెం, జూన్ 17

భీమడోలులో ఆదివారమునాడు సంభవించిన అగ్ని ప్రమాదంలో 16 ఇళ్లు దగ్ధమైనవి. ఈ అగ్నిప్రమాదానికి కారణమేమిటో తెలియడములేదు.

విజయవాడలోని కృష్ణలంకలో జరిగిన అగ్నిప్రమాదంవల్ల కలిగిన నష్టాలను ఈనెల 18న రాష్ట్రముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి పరిశీలించారు.

రక్షణనిధికి విరాళం

హైదరాబాద్, జూన్ 17

ఆంధ్రప్రదేశ్ అడ్వొకేటు జనరల్ యీనెలలో జాతీయ రక్షణ నిధికి రూ. 150 లను విరాళంగా ఇచ్చారు. నల్గొండ పోలీసు సిబ్బందినుంచి మే నెలలో రూ. 4 లు లభించాయి.

ఇంకా అస్సాంకు రోజుకు 2వందల కాందిశీకుల వలస

గౌహతి జూన్ 17

తూర్పు పాకిస్తాన్ నుండి భారతదేశానికి వలసవచ్చిన లేక ఇంకావస్తున్న కాందిశీకులందరికీ పునరావాసాన్ని కల్పించుటకు ప్రభుత్వం కృతనిశ్చయమై ఉన్నదని కేంద్ర పునరావాస మంత్రి మహావీర్ త్యాగి నేడిక్కడ తెలిపారు.

ఈకాందిశీకులకు శాశ్వత పునరావాస సౌకర్యాల కల్పనలో ప్రభుత్వయంత్రాంగంలో ఎట్టి జాప్యాన్ని తాము సహించబోమని వీరన్నారు. గోల్పారా సబ్‌డివిజన్‌లోని మాటియా క్యాంపును పరిశీలించి వచ్చిన మీదట పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ శ్రీ త్యాగి వ్యవసాయ భూములలోను ఇతర వృత్తులలోను కాందిశీకులకు ఉద్యోగ కల్పనకు స్కీములు తయారుచేయబడుతున్నాయని అన్నారు. వ్యవసాయంలోనే కాక కాందిశీకులకు పరిశ్రమలలో ఉద్యోగం కల్పించబడుతుందన్నారు. గారో కొండలగుండా ఇప్పటికిగూడా అస్సాంలోకి రోజుకు రెండువందల మంది కాందిశీకులు వస్తున్నారని ఇక్కడి అధికారులు కేంద్ర పునరావాస మంత్రికి తెలిపారు.

అస్సాం ప్రభుత్వం పదిహేనువేల కాందిశీక కుటుంబాలకు ఆశ్రయాన్ని ఇవ్వడానికి అంగీకరించింది. గోల్పారా సబ్‌డివిజన్‌లోనే 25 వేల ఎకరాల భూమిని కాందిశీకులకై అస్సాం ప్రభుత్వం ప్రత్యేకించింది. ఇప్పుడు మూడు వేల కాందిశీకులకు నివాసం కల్పించబడుతుంది.

మహావీర్ త్యాగి ఇండియా-పాకిస్తాన్ల మధ్య సంబంధాలు బాగుపడగలవని ఆశించారు. కాందిశీకులు జాతీయాభివృద్ధి రంగాలలో చేరడానికి గూడా ఉత్సాహాన్ని కనబరుస్తున్నారు.

గద్వాల మున్సిపాలిటీ

హైదరాబాద్, జూన్ 7

గద్వాల మున్సిపాలిటీ అధ్యక్షునిగా శ్రీ పి. సుబ్బారెడ్డి ఎన్నికయినాడు.

జపాన్ భూకంపం ఘోర పరిస్థితి

నియాగటా నగరం ధ్వంసం, ఉత్తర జపానులో 10 వేల ఇండ్లు నష్టం

టోకియో, జూన్ 17

గత 40 సంవత్సరాల్లో కనీవినీ ఎరుగనంత ఘోరమైన భూకంపమన్న జపాన్ పట్టణాల్లో సంభవించి నియాగటానగరం దగ్ధమైపోతున్న పరిస్థితిల్లో ప్రజల్ని అస్తుల్ని కాపాడి మంటలార్పడానికి సైనికుల్ని కూడా నియోగించారు.

నగరం దగ్ధమైపోతుంటలు ఆకాశాన్నంటుతుంటే వాటినిఆర్పేసాయనాలను అమెరికా విమానాలు పైనుండి వదిలాయి. నియాగటాలోని రెండు నూనెశుద్ధికర్మాగారాలూ నిప్పంటుకొని ఇంకా మండుతూనేఉన్నాయి.

భూకంపంవల్ల నిన్నటిరోజు లంగరువేసి నిలుపబడిన నౌకలన్నీ లంగర్లు తెగి సముద్రమధ్యంలోకి తోసివేయబడ్డాయి ఈనౌకలేమయ్యాయో ఇంకా తెలియరాలేదు. ఉవ్వెత్తున లేచిన తరంగాలకు ఒడ్డునఉన్న కొన్ని నౌకలు సముద్రంలోనికి సముద్రంలోని నౌకలు ఒడ్డుకు విసరివేయబడ్డాయి.

నిన్నటి భూకంపంలో 24 గురుచనిపోయారనీ పదిమంది కానరావడములేదని మరో280 మంది గాయపడ్డారనీ పోలీసు కేంద్రాలనుండి తెలుస్తున్నది.

నియాగటా నగరం జపాన్ 8 లక్షలు ఈనగరంలో మూడోవంతిభాగం సముద్ర జలాలతో మునిగిపోయింది. నగరంలో భవనాలు ఇళ్లు వంకరలు తిరిగి ఒరిగిపోయి కకావికలాంకోణాల్లో కూలుతూ నిలుస్తున్నాయి. వీధులన్నీ కోతకు గురయ్యాయి, వంతెనలు ధ్వంసమయ్యాయి.

ఉత్తర జపానులో ఈభూకంపానికి 10 వేల భవనాలు నాశనమైనట్లు అంచనావేస్తున్నారు.

చేతయారీ వస్తువుల ఎగుమతుల పెంపుదల

న్యూఢిల్లీ, జూన్ 17

విదేశీ వాణిజ్య వ్యవహారాల భారతీయ సంస్థ న్యూఢిల్లీలో ఈ నెల 18 వ తేదీ నుంచి మూడు రోజులపాటునిర్వహించేగోష్ఠిలో చితయారీ వస్తువుల ఎగుమతులకు సంబంధించిన వివిధ సమస్యలను గురించి క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుంది. సరుకులవారీగా, దేశాలవారీగా ఎగుమతులకు సంబంధించిన సమస్యలపై పరిశీలన జరిపేందుకు ఈ సంస్థవరుసగా కొన్ని గోష్ఠి సమావేశాలు ఏర్పాటుచేస్తుంది. ఇటువంటి గోష్ఠులలో ఇది మొదటిది. ఈగోష్ఠిలో సరుకులవారీగా పరిశీలన జరుగుతుంది.

ఈసమావేశానికి వివిధ వృత్తి పరిశ్రమల ప్రతినిధులు, అఖిలభారత చేతి పరిశ్రమల మండలి, చేతయారీవస్తువులు, చేనేత వస్త్రాలసంస్థ, ముఖ్యమైన చేతిపరిశ్రమలకు చెందిన వివిధ సంఘాల కాబూకు ప్రతినిధులు హాజరవుతారు.

.....

భారత రెడ్‌క్రాస్ సంస్థ

న్యూఢిల్లీ, జూన్ 17

తూర్పుపాకిస్తాన్ నుండి వచ్చిన కాందిశీకులకై భారత రెడ్‌క్రాస్ సొసైటీకాలు ఇప్పటివరకు రు.20 వేల ఖర్చుచేశాయి- భారతరెడ్‌క్రాస్ సంస్థ కేంద్రసంఘం వివిధ కాందిశీకుల శిబిరాలకు రు.18) వేల విలువగల సామానుల పంపినది.

ప్రతి ఏటా నవల కథా సంపుటి ఆధునిక కవితలకు బహుమతులు

—సాహిత్య అకాడమి నూతన పథకం

హైదరాబాద్, జూన్ 17

ప్రతియేడూ ఒక కథా సంపుటికి, ఒక అధునాతన కవితా సంపుటికి, ఒకనవలకు వెయ్యిన్నూట పదార్ల చొప్పున బహుమతులివ్వడానికి రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యవర్గం నిర్ణయించింది.

కథా సంపుటి 120 పేజీలు, కవితా సంపుటి వెయ్యిపాదాలు, నవల 650 పేజీలు ఉండాలి. ఈ యేడాది 1964-65 ఈ బహుమానాలకు అర్హతపొందే పుస్తకాలు, 1959 జనవరి 1 నుండి 1963 డిసెంబరు 31 లోగా ప్రచురింపబడినవై ఉండాలి. ఉత్తమ ఉర్దూనాటికకు కూడా వెయ్యిన్నూట పదార్ల బహుమతి ఇవ్వబడుతుంది. దాని ప్రాతిపదికలు రెండు 1965 మార్చి 31 లోగా అకాడమీకి అందజేయాలి.

టాగూరు అభినందన గ్రంథపరిశోధన అభినందన గ్రంథం ముద్రించాలని కూడా రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యవర్గము నిర్ణయించింది. భవభూతి ఉత్తర రామచరితంపై శ్రీ ఎన్. రామదాస్ అయ్యంగార్ రచించిన తెలుగుటీక ముద్రించాలని కూడా తలపెట్టబడింది.

తెలుగునుండి "మను చరిత్ర" భాగవత దశమ స్కంధం హిందీలోకి అనువదించబడి ముద్రింపబడాలనీ సూరదాస్ భజనలు 150 వరకూ తెలుగులో అందించాలనీ తెలుగు కథానికల్ని హిందీలో ప్రచురించాలనీ, 25 గాలిబ్ ఘజళ్ళు తెలుగుఅనువాదాలతోపాటు తెలుగు లిపిలో ముద్రించాలనీ అంజద్ రుబాయీలను తెలుగులో [శ్రీ ఎస్. సదాశివ్] ముద్రించాలనీ కూడా సాహిత్య అకాడమీ నిర్ణయించింది.

డిసెంబరులో అకాడమీ ఆధ్వర్యాన ఆంధ్రప్రదేశ్ హిందీ రచయితలగోష్ఠి ఏర్పాటవుతుంది.

చిత్తూరు సంస్కృత భాషా ప్రచారిణీ సభవారికి అకాడమీ వెయ్యిరూపాయల విరాళము ప్రకటించింది.

సాహిత్య నిఘంటు రచనకై అకాడమీ విద్వాన్ విశ్వాన్నినియమించింది కూడా.

నిన్న జరిగిన రాష్ట్ర సాహిత్య అకాడమీ కార్యవర్గ సమావేశానికి అధ్యక్షుడు డా॥ బి. గోపాల రెడ్డి అధ్యక్షత వహించారు. శ్రీయుతులు శివశంకరస్వామి, శ్రీ బి- వి- గోపాలరావు, డా॥ రామరాజు, రాయప్రోలు సుబ్బారావు, గడియారము వేంకటశేషశాస్త్రి, కాపి ధర్మరావు, డా॥ భద్రరాజు కృష్ణమూర్తి, బోయి భీమన్న, దేవులపల్లిరామానుజరావులు ప్రత్యేకాహ్వానితులుగా శ్రీయుతులు మాకం వరోత్తమరెడ్డి, విద్వాన్ విశ్వం, హబీబ్ రహమాన్, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, గడియారము రామకృష్ణశర్మ, ఎన్- నారాయణరావులు హాజరైనారు.

63-64 సంవత్సరములో జరిగిన కృషి సమీక్షించబడింది.

శాసన పరిభాషకు చెందిన నిఘంటువు తయారు చేయాలన్న శ్రీ వేలూరి వెంకటరమణయ్య ప్రతిపాదన పరిశీలనకై శ్రీయుతులు వెంకటరమణయ్య, డా॥ రాయప్రోలు సుబ్రహ్మణ్యం, డా॥ భద్రిరాజు కృష్ణమూర్తి, గడియారం రామకృష్ణశర్మ, దేవులపల్లి రామానుజరావులతో కమిటీ వేయబడింది,

శరణార్థులకు 7వేల ఎకరాల భూమి

భీమవరం, చింతలపాడు తాలూకాల్లో సమకూర్చడానికి సంకల్పం

తాడేపల్లిగూడెం, జూన్ 17

తూర్పుపాకిస్తాన్ నుండి వచ్చిన శరణార్థులకు పునరావాసం కల్పించడానికిగాను భీమవరం, చింతలపాడు తాలూకాలలో 7వేల ఎకరాల భూమి సేద్యానికి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వము సంకల్పిస్తున్నది.

పంజాబ్ రాజకీయరంగం:-

కైరాన్ స్థానం స్వర్ణసింగ్‌కు?

న్యూఢిల్లీ, జూన్ 17

ప్రతాపు సింగు కైరాన్ స్థానే పంజాబ్ ముఖ్యమంత్రిగా కేంద్రమంత్రి స్వర్ణసింగునుఎన్నుకోబడే అవకాశాలు కాన్పిస్తున్నాయి. పంజాబు కాంగ్రెసు వర్గాలకు ఈతను అంగీకారమైన వ్యక్తిగా తలచబడుతున్నాడు. కేంద్రమంత్రివర్గమునుండి వైదొలగడానికి స్వర్ణసింగ్ ఇష్టపడకున్నాఈతనికి నచ్చజెప్పి పంజాబు రాష్ట్రనాయకత్వాన్ని స్వీకరింప చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ పంజాబు నాయకుని ఎన్నిక ఏకగ్రీవముగా జరుగాలనే అభిప్రాయాన్ని కలిగి ఉన్నారు. ప్రధాని లాల్ బహద్దురుశాస్త్రి కాంగ్రెసుఅధ్యక్షులు కామరాజ్ పంజాబు కాంగ్రెస్ వర్గాలను స్వర్ణసింగ్ నాయకత్వాన్ని స్వీకరించమని సలహా ఇవ్వగలరని తలచబడుతున్నది.

నేటి సాయంత్రము ఇచ్చట సమావేశమైన కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు పంజాబు ముఖ్యమంత్రిగా ప్రతాప్‌సింగ్ కైరాన్ స్థానాన్నిఎవరు ఆక్రమించాలనే విషయమై ఒక నిర్ణయాన్ని తీసుకొనలేదు. రేపు సాయంత్రం బోర్డు తిరిగి సమావేశమైనప్పుడు కైరాన్ వారసునిగూర్చి నిర్ణయము చేయబడుతుంది. కైరాన్‌ను పంజాబు నుండి మరికొందరు కాంగ్రెసు నాయకులను రాబించి ప్రధాని లాల్ బహద్దురుశాస్త్రి కాంగ్రెసు అధ్యక్షులు కామరాజ్ సంప్రదించిన మీదట తుది నిర్ణయాన్ని తీసుకోవాలని బోర్డు ఒక అభిప్రాయానికి వచ్చింది. కైరాన్ ఈ రాత్రి ఇచ్చటికి వస్తున్నారు.

నేడు కాంగ్రెసు పార్లమెంటరీ బోర్డు సర్దారు ప్రతాప్‌సింగ్ కైరాన్ రాజీనామా లేఖను చర్చించింది. పంజాబు ప్రస్తుత రాజకీయ పరిస్థితిని పరిశీలించింది. ఈరోజు బోర్డు సమావేశములో దాస్‌కమీషన్ రిపోర్టుగాని కైరాన్‌పైగల ఆరోపణలుగాని చర్చకు రాలేదు. నేడు పలువురు పంజాబు నాయకులు ప్రధాని శాస్త్రిని కాంగ్రెసు అధ్యక్షుని కలిశారు. యీ విధంగా కలసినవారిలో దర్బారాసింగ్ మోహన్‌లాల్, జ్ఞానిసింగ్ రేద్వారా గురుదయాల్ సింగ్ ధిల్లాన్ కన్వర్ లాల్ శర్మ బాబా దాసనాథ్‌సింగ్ మహిందర్ సింగ్ సాహ్నీలుకలరు.

శ్రీ సి.సుబ్రహ్మణ్యానికి ప్లానింగ్ కమిషన్ సభ్యత్వం

న్యూఢిల్లీ, జూన్ 17

కేంద్ర ఆహార వ్యవసాయ మంత్రి శ్రీ సి- సుబ్రహ్మణ్యం ప్లానింగ్ కమిషన్ సభ్యునిగా నియమింపబడినారు. వీరినియామకంతో చైర్మన్ శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి కాక ప్లానింగ్ కమిషన్‌లో 11 మంది సభ్యులుంటారు.

రక్షణమంత్రి శ్రీ చ్యవన్

న్యూఢిల్లీ, జూన్ 17

రేపు సాయంత్రం జరిగే కాంగ్రెస్ పార్లమెంటరీ బోర్డు సమావేశంలో పాల్గొనేందుకు విలుగా రక్షణ మంత్రి వై-బి- చ్యవన్ తమ దార్జిలింగ్ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు

జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుదల

రాష్ట్ర ఉపాధ్యాయసంఘ కార్యవర్గం ఆందోళన

హైదరాబాద్, జూన్ 17

జీవితావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరుగుతూ ఉండటంవల్ల ఈ మధ్య సమావేశమైన స్టేట్ టీచర్స్ యూనియన్ కార్యవర్గ తీర్మానంలో తన వ్యక్తంచేసింది. ఈ సమస్యకు తగుపరిష్కారాన్ని ఆలోచించుటకు ప్రధానకార్యదర్శి శ్రీ ఆనందరావు పోటుకు ఈ కార్యవర్గం అధికారాన్నిచ్చింది. కరువుభత్యంతో జీవనవ్యయానికి లంకెకలుపుటకు శాశ్వతిక సవాయంగా కనీసం రు. 10 వేతనాలలో హెచ్చింపుటకు ప్రభుత్వాన్ని అభ్యర్థించాలని వేతననిర్ణాయక సంస్థాన్ని వేయమని కోరాలనిగూడా ఈ కార్యవర్గం నిర్ణయించినది.

రాష్ట్ర ఉపాధ్యాయ సంఘ కార్యవర్గ సమావేశానికి దీని అధ్యక్షులు శ్రీ ముత్తారెడ్డి అధ్యక్షత వహించారు. అఖిలభారత విద్యాసర్వీస్‌ను ఏర్పాటు చేయమని భారతప్రభుత్వాన్ని కోరుటకు దేశంలోని ఇతర ఉపాధ్యాయ సంస్థలతో కలసి ఆందోళన జరుపాలని ప్రభుత్వ సగటున తలా ఒక్కంటికి విద్యపై రు. 2 6 కు బదులు రు. 10 ఖర్చు చేయవలెనని కోరాలని ఈ కార్యవర్గం సూచించింది.

సమావేశ ప్రారంభంలో నెహ్రూగారి మృతికి రెండు నిముషాలు నిశ్శబ్దం పాటించి శ్రద్ధాంజలి ఘటించబడినది.

మద్రాసు ముఖ్యమంత్రికి కారు ప్రమాదం

ఎడమచేయి వెనుక విరుగుట

మద్రాసు, జూన్ 17

మద్రాసు-బెంగుళూరు రోడ్డుపై నేటి సాయంత్రం మద్రాసు ముఖ్యమంత్రి ప్రయాణిస్తున్న కారు ఒక బస్సును ఢీకొనడంతో ముఖ్యమంత్రి శ్రీ ఎం. భక్తవత్సలం ఎడమ చేతి ఎముక విరిగింది. కంచిలో ముఖ్యమంత్రికి వైద్యపరీక్ష చేయబడి మద్రాసు జనరల్ ఆస్పత్రిలో చేర్పబడినారు- ముఖ్యమంత్రి కారు పూర్తిగా దెబ్బతిన్నది-

.....

న్యూఢిల్లీ, జూన్ 17

ఒకవైపున రాత్రి సంప్రదింపుల జరుపుతూనే వాగదుడగలు వాగాల్యాడులో హింసా చర్యం కొనసాగిస్తూనే ఉన్నారు భారతపైనికులు వాగదుడగుల ఒకకంట కనిపెడుతూ శాంతి రక్షణ బాధ్యతను నిర్వహిస్తున్నారు.

ప్రపంచ వాణిజ్య అభివృద్ధి బోర్డు స్థాపనకు సమ్మతి

జెనీవా, జూన్ 17

ప్రపంచ వాణిజ్య, మరియు అభివృద్ధిబోర్డు పేరుతో శాశ్వత ప్రాతిపదికపయి ఐక్యరాజ్యసమితి సంస్థను నెలకొల్పడానికి 119 దేశాల ప్రపంచ వాణిజ్య సమావేశం నిన్నఇక్కడతుది సారిగా ఆమోదించినది 8 నెలలుగా జరుగుతున్న ఈసమావేశం నిన్నరాత్రి పరిసమాప్తమైనది.

తమ అత్యవసరాలకు ఈప్రపంచ వాణిజ్య సమావేశం ఏవిధంగానూసరిపోదనీ, తగదనీ 75 వర్ధమానదేశాలు పేర్కొన్నాయి.

పెక్కురోజుల ప్రతిష్టంభన అనంతరం ఈఒప్పందం పారిశ్రామిక మరియు వర్ధమాన దేశాలమధ్య కుదుర్చుకోబడినది. ఈసమావేశపు తుదిసిఫారసులు ఒక కొత్త వాణిజ్యవిధానాన్ని అంతర్జాతీయ స్థాయిలో ఆమోదించడానికిగాను గయికొన్న తొలి చర్యగా వర్ధమాన దేశాలు అభివర్ణించాయి.

ఈసమావేశపు ఫలితాలు రానున్న కాలంలో మరింతగా అభివృద్ధి చెందడానికి పునాదులువేయగలవని ఆదేశాలు ఆమోదించాయి.

తమ ప్రజల జీవనస్థాయి పెంపుదలకు వర్ధమాన దేశాలు శ్రమిస్తున్న ప్రయత్నాలకు నిర్మాణాత్మకమైన అంతర్జాతీయ కార్యక్రమం దోహదపడాలని ఆదేశాలు పేర్కొన్నాయి.

....—

ప్రధాని అధికార నివాస గృహం

న్యూఢిల్లీ, జూన్ 17

ప్రధాని లాల్ బహద్దుర్ శాస్త్రి అధికార నివాస గృహంగా కార్యాలయంగా ఢిల్లీలో ఒక రాజప్రాసాదం గుర్తించబడుతుందని శ్రీ శాస్త్రి లండన్‌లో కామన్ వెల్త్ ప్రధానమంత్రుల సమావేశంలో పాల్గొనివచ్చేవరకు ఈభవనంలో అవసరమైన మార్పులు చేయబడుతాయని తెలుస్తున్నది.

అస్సాంలో రెండు వారాల నుండి ఎడ తెరపి లేని వర్షాలు

బ్రహ్మపుత్ర ఇతర నదుల పొంగులు

గౌహతి, జూన్ 17

దక్షిణ కరీంగంజ్‌లోని నలుబది గ్రామాలు కాచార్ జిల్లాలోని కరీంగంజ్ పట్టణపు కొంతభాగం కుషియారా లాంటి నదుల వరదల వలన జలమయమయింది. ఈ ప్రాంతంలో భారీ వర్షములు కురుస్తున్నాయి.

కడచిన రెండు వారాలనుండి అస్సాములో ఎడతెరపి లేకుండా వర్షాలు కురుస్తున్నందు వలన బ్రహ్మపుత్రానది నీటిమట్టం తీవ్రంగా పెరుగుతున్నది. బ్రహ్మపుత్రానదే కాక అస్సాంలోని ఇతరనదులు గూడా పొంగు వారుతున్నాయి.

కరీంగంజ్ ప్రాంతంలో వ్యవసాయ భూములన్నీ జలమయమైనవి. చేలలో ఉన్న పండ75శాతం నష్టపడిందికూడా.

విజయవాడ అగ్నిప్రమాదాలపై న్యాయవిచారణ

రాజశేఖరరెడ్డి అభ్యర్థన

విజయవాడ, జూన్ 17

ఆంధ్రప్రదేశ్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి నీలం రాజశేఖరరెడ్డి ఇటీవల విజయవాడలో జరిగిన అగ్నిప్రమాదాలపై న్యాయ విచారణ జరిపించాలని కోరారు. ఈ అగ్ని ప్రమాదాలు సహజముగా జరిగినవి కావని కొందరు కావాలని గృహదహనాలకు పూనుకొన్న సూచనలు కలవని వీరు ఒక ప్రకటనలో అభిప్రాయ పడినారు, ఇట్టి విచారణవల్లనే దోషులు ఎవరో తెల్పడానికి వీలుంటుందన్నారు.

అభివృద్ధి లోపదేశాలకు బ్రిటను సహాయం

బ్రిటిషు వాణిజ్య పరిశ్రమల మంత్రి వెల్లడి

జెనీవా, జూన్ 17

అభివృద్ధి కృషిలో ఉన్న దేశాలకు తోడ్పడటానికి బ్రిటిష్ ప్రభుత్వం ఎట్టి పథకాల వేస్తున్నదో బ్రిటిష్ వాణిజ్యపరిశ్రమల మంత్రి ఎడ్వర్డుహీత్ నిన్న ఇక్కడ తెలిపారు.

ప్రపంచ వాణిజ్య మహాసభలో మాట్లాడుతూ బ్రిటన్ నాలు విధాల తోడ్పడగలదన్నారు వీరు. 1. సమితి సాంకేతిక సహాయ ప్రత్యేక నిధికి బ్రిటన్ ఎక్కువ వాటా ఇవ్వడం 2. పారిశ్రామికాభివృద్ధి రంగంలో కార్యకలాపాల విస్తరణకై సమితి బడ్జెట్‌ను పెంచేలా ఇతర పశ్చిమ రాజ్యాలకు తోడ్పడటం 3. ఆఫ్రికా అభివృద్ధి బ్యాంకుకు పెట్టుబడి రూపంలో సహాయమివ్వడం 4. ఇతర ప్రాంతీయ బ్యాంకులకు సహాయమిచ్చే అవకాశాల సానుభూతితో పరిశీలించడం,

సదాశివపేటలో విద్యార్థుల ప్రదర్శనలు

హైద్రాబాద్, జూన్ 17

పరీక్షలో ఎక్కువమంది విద్యార్థులు ఫెయిలయినందుకు ఆ జేవణగా మెదక్ జిల్లా సదాశివపేట హైస్కూలు విద్యార్థులు నిన్న ప్రదర్శనల జరిపారు. వీరు సదాశివపేటలో కొన్ని దుకాణాలపై రాళ్ళురువ్విన్నారట. దానితో దుకాణాలన్నీ మూసివేయబడినవి. పోలీసులు విద్యార్థులు చెదరిపోయేలా దేశారు గతసంవత్సరం స్కూలు పరీక్షలో ఫెయిలయిన 70మంది విద్యార్థులు తిరిగి ఈసడు గూడా ఫెయిలయినట్లు ప్రకటింపబడినారట. దీనితో విద్యార్థులలో కోపోద్రేకాలు పెరిగినవి.

సైనికులకు పింఛను

కనీస పరిమితి రు. 15 లకు పెంపుదల

న్యూఢిల్లీ, జూన్ 17

సైనికదళ పింఛను నియమావళిలో నిర్దేశించిన ప్రకారం అశక్త తాపింఛనూ ప్రత్యేక కుటుంబ పింఛనులతో సహా పింఛనులో ప్రత్యేక పెంపుదలను కూడా కలుపుకొని ప్రస్తుత పింఛను రేటు [రిజర్విస్టుల పింఛను మినహాగా] నెలకు 25 రూపాయలకు తక్కువగా ఉన్న సందర్భాలలో ఆ మొత్తాన్ని నెలకు 25 రూపాయలకు పెంచాలని ప్రభుత్వం నిర్ణయించిందని రక్షణ మంత్రిత్వశాఖ ఈవాళ ఒక పత్రికా ప్రకటనలో తెలియజేసింది. ఈ నిర్ణయము 1964 జనవరి 1 నుంచి అమలులో ఉటుందని కూడా ప్రకటనలో పేర్కొన్నారు. .....

నెహ్రూ ఉపకార వేతనాలు, స్మారకోపన్యాసాలు

న్యూఢిల్లీ, జూన్ 17

సమితి విద్యాశాస్త్రీయ సాంస్కృతిక సంస్థ ఆధ్వర్యంలో నెహ్రూ ఉపకార వేతనాలు, స్మారకోపన్యాసాల ఏర్పాటుకై ప్రతిపాదనలు ఈసంస్థ కార్యవేశంలో చర్చకు వస్తాయి.

రాం ప్రబోధి సం॥ జ్యేష్ఠ శు॥ పంచమి
సా 5-29 హ సా 8-15
తె వ 4-57 నుంచి
(శాలివాహన శకము: 28-8-1886)
18-6-1964 గురువారము

గోలకొండపత్రిక

ఫోన్ నెం. 35280

18 జూన్ 1964
గురువారము

భారత-పాకిస్తాన్ సంబంధాలు

—(o)—

శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి భారత ప్రధాన మంత్రి పదవికి యేకగ్రీవముగా యెన్నికయిన సందర్భమును పురస్కరించుకొని ఆయనను అభినందించుచు పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ ఒక సందేశమును పంపించినాడు. ఈ అభినందన సందేశములో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ భారత-పాకిస్తాన్ సంబంధాల ప్రసక్తిని తెచ్చుట గూడ జరిగినది; భారత ఉపఖండపు భద్రతకు, భారత-పాకిస్తాన్ దేశాల ప్రజల శాంతిసౌభాగ్యాలకొరకు రెండు దేశాలమధ్య శాంతి సామరస్యాలు నెలకొనవలెనని అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ అభిలషించినాడు. ఇవే అభిప్రాయాలను యింతకుముందు అనగా జూన్ నెల ఒకటవ తేదీన పాకిస్తాన్ ప్రజలకు యిచ్చిన రేడియో సందేశములో గూడ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వ్యక్తీకరించినాడు. భారత-పాకిస్తాన్ దేశాల ప్రజల స్నేహసంబంధాలపట్ల పాకిస్తాన్ అధ్యక్షుడు కనబరచుచున్న ఆసక్తికి, మన రెండు దేశాల సుహృద్భావానికి పాకిస్తాన్ ప్రభుత్వము యిచ్చుచున్న ప్రాధాన్యతకు మనము సంతోషించవలసినదే.

భారత-పాకిస్తాన్ దేశాల స్నేహ సంబంధాలను పెంపొందించుటను గురించి పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వెల్లడించిన అభిప్రాయాలపట్ల భారత ప్రధానమంత్రి శ్రీలాల్ బహద్దుర్ శాస్త్రి హర్షమును ప్రకటించినారు. భారత ప్రధాన మంత్రి పదవికి యేకగ్రీవముగా యెన్నికయిన సందర్భమున తమను అభినందించుచు అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ వ్రాసిన లేఖకు జవాబుగా వ్రాసిన లేఖలో శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి జూన్ ఒకటవ తేదీ రేడియో సందేశాన్ని గూడ ఉదాహరించినారు. జూన్ ఒకటవ తేదీనాడు పాకిస్తాన్ ప్రజలకిచ్చిన రేడియో సందేశములో పాకిస్తాన్ అధ్యక్షుడు అయూబ్‌ఖాన్ భారత-పాకిస్తాన్ అవగాహనపట్ల వ్యక్తము చేసిన అభిలాషను, స్నేహభావాలను శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి తమ లేఖలో ప్రత్యేకముగా పేర్కొనినారు. భారత పాకిస్తాన్ దేశాల మధ్య అవగాహనను పెంపొందించి, స్నేహ సంబంధాలను యేర్పరచడములో తమ ప్రధాన యేమాత్రము ప్రయత్నలోపము ఉండదని భారత ప్రధానమంత్రి శ్రీ శాస్త్రి పాకిస్తాన్ అధ్యక్షునికి హామీ యిచ్చినారు. ఇన్నాళ్ళ నుండి మన రెండు దేశాలమధ్య సంబంధాలు సరిగా లేవని; భారత-పాకిస్తాన్ దేశాల మధ్య స్నేహ సంబంధాలు రెండు దేశాల ప్రజల శాంతి సౌఖ్యాలకు అత్యవసరమైనదని భారత ప్రధాన మంత్రి స్పష్టీకరించినారు.

శ్రీ లాల్ బహద్దుర్ శాస్త్రి వెల్లడి చేసిన అభిప్రాయాలలో కొత్త యేమీ లేదు; మనకు స్వాతంత్ర్యము దొరికిన మరుక్షణము నుండి మన దేశము యిదే అభిప్రాయమును వెల్లడి చేయుచున్నది. స్వర్గీయ శ్రీ జవహర్లాల్ ప్రతివొక దేశముతోను ప్రత్యేకించి మన పొరుగు దేశాలతో భారత దేశము స్నేహపూర్వకమైన సంబంధాలను కలిగి యుండవలెనని వాంఛించినారు; యీ వాంఛకు అనుగుణమైన అంతర్జాతీయ విధానమును రూపొందించి అవలంబించినారు. స్వాతంత్ర్యము దొరికిన మొదటి రోజులలో స్వర్గీయ జవహర్లాల్ పాకిస్తాన్‌పట్ల చాలఉదారముగా ప్రవర్తించినారు; కాశ్మీరు తదితర సమస్యల విషయమున జవహర్లాల్ యెంత ఉదారముగా, యెంత సమరసముగా ప్రవర్తించినారో పాకిస్తాన్ ప్రభుత్వము అంత మొండి వైఖరిని అనుసరించినది. అందుచేతనే యిప్పటివరకు పాకిస్తాన్‌తోఉన్న సమస్యలు పరిష్కారము కాలేదు; భారత దేశము పట్ల శత్రుత్వము వహించి పాకిస్తాన్ కమ్యూనిస్టు చైనాతో అపవిత్రమైన కలయిక చేసుకొని భారత భూభాగాన్ని కమ్యూనిస్టు చైనాకు దత్తము చేసివేసినది. నిజముగా పాకిస్తాన్ భారతదేశముతో స్నేహాన్ని కోరినచో యీ అపవిత్రమైన కలయికలను రద్దు చేసుకొనవలసి యుండును. పాకిస్తాన్ నాయకులు మొండి వైఖరినిఅనుసరించినంతకాలము భారత-పాకిస్తాన్ దేశాల మధ్య స్నేహ సంబంధాలు యేర్పడజాలవు. పాకిస్తాన్‌తో స్నేహము పేరిట యింతవరకు మనము పవిత్రముగా తలచిన ఆశయాలనుగాని మనము అనుసరించిన విధానాలనుగాని వదులుకొనజాలము.

భారత ఆర్థిక వ్యవస్థలో సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రం మహత్తర పాత్ర

రాజస్థాన్‌లోని జెత్సర్ కేంద్రయంత్రవ్యవసాయ క్షేత్రానికి వ్యవసాయ యంత్రాలను సప్లయి చేసేటందుకు, సోవియట్ యూనియన్ భారత దేశాల మధ్య ఒకఒప్పందంపై మే నెల 7వ తేదీన కొత్తఢిల్లీలో సంతకాలు జరిగాయి. ఈ జెత్సరు వ్యవసాయ క్షేత్రం ఒక్క భారత దేశంలోనేగాక ఆగ్నేయాసియాలోని పెద్ద వ్యవసాయ క్షేత్రాలలో రెండవది. మొట్టమొదటి పెద్ద యంత్ర వ్యవసాయక క్షేత్రమైన సూరత్‌ఘరు క్షేత్రం కూడ సోవియట్ సహాయంతోనే నెలకొల్పబడింది.

ఈ సందర్భంలో, భారత జాతీయ ఆర్థిక వ్యవస్థలో సూరత్‌ఘరు వ్యవసాయ క్షేత్రం నిర్వహించుచున్న పాత్రను గురించి యీ క్రింది వ్యాసం ప్రచురిస్తున్నాము.

అదంతా ఒక ఎడారి. ఆ గ్రామములో కొద్దిమంది మాత్రమే నివసించేవారు. వారైనా చాలా కష్టంగా జీవితమేవారు అహర్నిశలూ తెగ టోడ్డి పనిచేస్తే పొట్టమాత్రం గడిచేది అక్కడ భూమి ఎప్పుడూ ఎండిపోయి వుండేది. ఉష్ణోగ్రత 120 ఫారెన్‌హిట్ డిగ్రీల వరకూ పోయేది సంవత్సరానికంతకూ 6లేక 8 అంగుళాల వర్షంకంటె ఎక్కువ పడేదికాదు. చెప్పుకోతగిన పంటలేవీ వుండేవికావు.

8 సంవత్సరాలక్రితం సూరత్‌ఘరు స్థితి అది. అప్పటి నుంచీ పరిస్థితులు మారాయి. గుర్తు పట్టలేనంతగా మారాయి. ఆ రాజస్థాన్ గ్రామపు ఎడారికి వ్యతిరేకంగా పోరాటం ప్రారంభమైంది. అది 1956 స్వాతంత్ర్య దినోత్సవంనాడుప్రారంభమైంది. అరోజున అక్కడ నెలకొల్పబడుతున్న సూరత్‌ఘరు ప్రభుత్వ కేంద్ర యంత్ర వ్యవసాయ క్షేత్ర ప్రారంభోత్సవ సందర్భంగా భూమిని తవ్వే యంత్రాలు ట్రాక్టర్లుగల దళం ఒకటి పని అరంభించింది.

సూరత్‌ఘర్ క్షేత్ర పుట్టు పూర్వోత్తరాలు

1955 లో సోవియట్ ప్రధానికి నికితా కృశ్చేవ్ తొలిసారి భారత దేశాన్ని సందర్శించినప్పుడే సూరత్‌ఘరు వ్యవసాయ క్షేత్రాన్నికి పునాది పడ్డదని చెప్పవచ్చును. కృశ్చేవ్ తీసుకున్న చొరవ మూలముగానే 1954-56 సంవత్సరాల మధ్య సోవియట్ యూనియన్‌లో 90లక్షల ఎకరాల బంజరు భూమి సాగులోకి తీసుకురాబడింది. తమ దేశంలో సాధింపబడిన అభివృద్ధిమైన విజయంతో ఉత్తేజితుడై నికితా కృశ్చేవ్ భారతదేశాన్ని సందర్శించినప్పుడు యీ దేశం ఒక పెద్ద వ్యవసాయ క్షేత్రాన్ని నెలకొల్పడానికి కావలసిన వ్యవసాయయంత్రాలను బహుమతిగా ఇస్తామని ప్రకటించాడు-ఆ బాగానం జరిగిన ఎకొద్ది వారాలకే ట్రాక్టర్లు, కోతలు కోసి నూర్పిళ్ళు చేసే యంత్రాలు, భూమిని తవ్వే యంత్రాలు, ధాన్యాన్ని గ్రేడు చేసే యంత్రాలు, పశిక్షుభపరిచే యంత్రాలు, బోదులను తవ్వే యంత్రాలు, నాగళ్ళు, గుంటకలు (నొల్లలు) విత్తులజల్లే మొదలైన పరికరాలతో కూడిన పెద్ద యంత్ర దళం ఒకటి భారతదేశంలో దిగింది. వాటితోపాటు వాటికి రిపేర్లు చేసే ఒక వర్క్‌షాపు కూడా వచ్చింది. ఇవన్నీ 75 లక్షల రూపాయల విలువ చేస్తాయి.

క్షేత్ర వైశాల్యం

సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రపు మొత్తం వైశాల్యం 80320 యెకరాలు. అందులో 27.506 ఎకరాలు సాగులో వుంది. మిగతా 2,814 ఎకరాలలోనురోడ్లు, కాలువలు, గృహాలు

శ్రీ కేవల్ వర్మ

అడవులు నిర్మింపబడ్డాయి. ఆక్షేత్రపు ప్రధానాశయం వివిధ పంటలకు పనికి వచ్చే మేలు రకం విత్తనాలనుపండించడం. పండ్ల తోటలను పెంచడము, ఉత్తమజాతి పశువులను గొర్రెలను పెంచడం, మంచిరకపు కోళ్ళ వగైరాలను తయారు చేయడానికి కావలసిన కోళ్ళ ఫారమ్‌లను నెలకొల్పడం.

ఈ క్షేత్రం, ఘగ్గర్ నది తీరములో వుంది. ఆ ప్రాంతాన్ని "బాలి" ప్రాంతం అని పిలుస్తారు. అక్కడి భూమి కూరగాయలు పండించడానికి; పశువులు, గొర్రెలు, వ్యవసాయానికి పనికి వచ్చే తదితర జంతువులను పెంచడానికి అనుకూలముగావుంది. కాబట్టి పాడెక్టు క్రింద దానికి నీరు సప్లయి అవుతుంది. కాని దానికి కావలసిన పూర్తి కోటా యింకా రావడంలేదు. ఆ క్షేత్రానికి నిరంతరం నీరు సప్లయిచేసే జలాధారం గంగానది కాలువ. అది ఆ క్షేత్రం పక్కగానే ప్రవహిస్తుంది.

ఆ కాలువకు యేర్పాటుచేయబడిన కర్నాల్ నీటి పంపక విధానం నుండి యీ క్షేత్రానికి నీరు సప్లయిచేయబడుతుంది. అది 15 క్యూసెక్కులనీటిని మాత్రమే యిస్తుంది. అనేక గొట్టపు బావులు దించబడ్డాయి. కాని వాటిలో రెండు మాత్రమే పనికి వస్తున్నాయి. ఈ క్షేత్రానికి మరో ప్రమాదంకూడా వుంది. 1959 నుంచి ఘగ్గర్ నదిలో ఏటా వరదలు రానారంభించాయి.

వాటి మూలముగా రాబి పంటకు చేయబడిన ఏర్పాట్లు విరమించుకోవలసి వచ్చింది. ఇప్పుడు పండింపబడుతున్న జొన్న, జవార్, పత్తి, చెరకు పంటలు కూడా యెక్కువగా నష్టపడుతున్నాయి. ఈ వరదలను అదుపులో పెట్టడానికి రాజస్థాన్ ప్రభుత్వం ఒక సమగ్రమైనపథకాన్నితయారుచేస్తోంది.

ఈఆటంకాలను లెక్కచేయకుండా సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రం గణనీయమైన అభివృద్ధిని సాధించింది. సాగులోకి తీసుకురావాలని నిర్ణయించిన ప్రాంతమంతా సాగులోకి తీసుకురాబడింది. ఖరీఫ్ సీజనులో వరి, జొన్న, రాగి, నువ్వులు, పత్తి, చెరకు మొదలైన పంటలు, రాబి సీజనులో గోధుమ, ఆవాలు, బార్లి, ఉలవలు మొదలయిన పంటలు పండించబడుతున్నాయి.

రెండో పంచవర్ష ప్రణాళిక

రెండవ పంచవర్ష ప్రణాళిక కాలములో యీ వ్యవసాయ క్షేత్రము 197 లక్షల రూపాయలు విలువచేసే 6.5 లక్షల మణుగుల ధాన్యాలను పండించింది. ఆ ఉత్పత్తి 1961-62లో 8.21 లక్షల మణుగులు, 1962-63లో 4.73 లక్షల మణుగులు వుంది. ఈ 2 సంవత్సరాలఉత్పత్తి యొక్క మొత్తవిలువ 95లక్షల రూపాయలుంటుంది.

ఒక్క 1962-63 లోనే ఆ క్షేత్రానికి 12.65లక్షల రూపాయలు లాభం వచ్చినది. 27,800 ఎకరాలలో వ్యవసాయపు పనులు సాగాయి. 1963-64 లో ఖరీఫ్ పంటలు 7,810 ఎకరాల భూమిలో పండించబడ్డాయి. వాటిలో 514 ఎకరాలలో వరి,599 ఎకరాలలో చెరకు,1,040ఎకరాలలో పత్తి పండించబడ్డాయి. రాబి పంటలు 17,590 ఎకరాలలో పండించబడ్డాయి. దానిలో 8,625 ఎకరాలలో గోధుమ పండించబడింది.

సూరత్‌ఘర్‌లో బాగాపండినపంట, ఎకరానికి 39 మణుగుల గోధుమ, 48 మణుగులవరి, 24 మణుగుల జొన్న, 15 మణుగుల ఆవాలు, 17 మణుగుల బాజ్రా, 18మణుగులపత్తి, దామాషా చెరకుపంట ఎకరానికి 800 మణుగులుంది. ఇవన్నీ దేశంలో బాగాపండిన పంటలలోనే లెక్క.

మంచి అభివృద్ధి

పశువులను, కోళ్ళను మొదలైన వాటిని, పండ్లతోటలను పెంచడంలో సూరత్‌ఘర్ క్షేత్రం మంచి అభివృద్ధి సాధించింది.

సూరత్‌ఘర్ క్షేత్రం సాధించిన విజయాలు ఎంతపోత్సాహకరముగా వున్నాయంటే, వాటినిచూసి భారత ప్రభుత్వం ఇకా అలాంటిక్షేత్ర వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పడానికున్న అవకాశాలేమిటో పరిశీలించి నివేదికను సమర్పించవలసినదిగా కోరుతూ 1959లో దాన్లెకమిటీ అనే ఒక ఉన్నతాధికార కమిటీని నెలకొల్పింది.

పెద్దపెద్ద ఆహార ధాన్యపునిల్వలను ఏర్పాటుచేయడములో సోవియట్ యూనియన్‌లోని ప్రభుత్వవ్యవసాయ క్షేత్రాల పాత్రను కూడా దృష్టిలో పెట్టుకోవాలని ఆదేశించింది. దానిఫలితంగానే సూరత్‌ఘర్ దగ్గరలో జెత్సరులో మరో 10 వేల ఎకరాల ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాన్ని నెలకొల్పాలని నిర్ణయించబడింది. ఆ క్షేత్రానికి కావలసిన యంత్రసామాగ్రినికూడా సోవియట్ యూనియన్ సప్లయిచేస్తుంది.

సూరత్‌ఘర్ ప్రాముఖ్యత

భారత ఆర్థిక వ్యవస్థలో సూరత్‌ఘర్ వ్యవసాయ క్షేత్రానికున్న ప్రాముఖ్యతను గురించి ప్రముఖ సోవియట్ వ్యవసాయ ఆర్థిక శాస్త్రవేత్త ఎ. తులుపనికోవ్ ఇలా వివరించాడు 1959 డిసెంబరు 20వ తేదీన కొత్తఢిల్లీలో "వెనుకబడివున్న ఆర్థికవ్యవస్థలలో ఆహార ఉత్పత్తి సమస్యలు" అన్న విషయమై జరిగిన చర్చలలో ఇలా అన్నాడు.

"లెక్కలనుబట్టిచూస్తే మీ దేశంలో ప్రభుత్వ అధీనంలోవుండిసాగుకాకుండ బంజరుగావదిలివున్న భూమి 9.7 కోట్ల ఎకరాలుంది. ఇందులో కనీసం 2.5 కోట్ల ఎకరాలను తీసుకున్నా ఒక్కొక్కటి 2500 ఎకరాలుగల 100 ప్రభుత్వ వ్యవసాయ క్షేత్రాలను నెలకొల్పవచ్చును. ఇవన్నీ కలిసి ఎకరానికి 8 టన్నులే పండిందనుకున్నా మరో 80 లక్షల టన్నుల గోధుమ పండించగలవు. ఈచర్య దేశంలో ఆహార కొరతను తీర్చగలదు".

సూరత్‌ఘర్ క్షేత్రం భారతదేశములో సోవియట్ ట్రాక్టర్లను ప్రవేశపెట్టింది. 1964లో 9 వేల సోవియట్ ట్రాక్టర్లు భారతదేశానికి వచ్చాయి. ఇవి ఇతర సోవియట్ వ్యవసాయ యంత్రపరికరాలు కలిసి ఆహార ధాన్యాలలో స్వయంసమృద్ధి సాధనకు తోడ్పడుతున్నాయి.

ఆ విధంగా సూరత్‌ఘర్ క్షేత్రం భారత-సోవియట్ సహకారానికి ఒక చిహ్నంగా వెలుగొందుతోంది.

ఇండియాపట్ల చైనా ధోరణి యథాతథం

చైనా పత్రికల్లో ప్రధాని లాల్‌బహద్దర్ శాస్త్రిపై తొలి విమర్శనలు

పెకింగ్, జూన్ 17

స్వర్గీయ నెహ్రూ అనంతరము భారత ప్రధానిత్వం స్వీకరించిన శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రిపై చైనా పత్రికలు నిన్న తొలి పర్యాయంగా విమర్శలు ప్రకటించాయి.

జూన్ 11న శ్రీ లాల్‌బహద్దర్ శాస్త్రి పాలసీ ప్రకటనను చైనా పత్రికలు ప్రచురిస్తూ చైనాతో సంప్రదింపులకు నిరాకరించే నెహ్రూ అక్రమ పద్ధతినిఅనుసరిస్తున్నాడనివ్యాఖ్యానించినవి.

శ్రీ శాస్త్రి ప్రకటనను చైనా పత్రికలు లోపలి పేజీల్లో ఎక్కడో ప్రాధాన్యంఇవ్వకుండాప్రచురించాయి

నెహ్రూ అస్తమయం తర్వాత కూడా భారతదేశంపట్ల చైనా విధానము మారకూడదనే చైనా నాయకులు భావిస్తున్నట్లు అభిజ్ఞులు తెలియజేస్తున్నారు.

నెహ్రూ దిగవంతులైనప్పుడు వెల్వడిన సందేశాలు, తర్వాత ప్రధానిత్వాన్ని శ్రీ శాస్త్రి చేపట్టినప్పుడు ఆయన జీవిత చిత్రాలను పత్రికలు ప్రచురించడం గమనించి బహుశా చైనా-ఇండియా ప్రతిష్టంభన తొలగింపునకు చైనా తన పట్టుదలలను కొంతసడలించవచ్చునని పరిశీలకులు భావించారుగాని అది కనిపించలేదు

.....

కోసినది నీటిమట్టం పెరుగుతున్న వైనం

పాట్నా, జూన్ 17

కోసినది నీటిమట్టము క్రమముగా పెరుగుతున్నందున ఈ ప్రాంతపు ఇంజనీర్లు మరియు ఇతర సిబ్బందికి పరిస్థితిని ఒక గంట కనిపెడుతూ ఉండవలసినదిగా ఉత్తర్వులు చేయబడినవి.

గోగర్ధిహానుండి అందిన సమాచారము నేపాల్ భూభాగములోని ధాల్వావద్ద అర్ధ వలయాకారములో నిర్మింపబడిన ఆనకట్టకు కోసినది నీరు చేరుతున్నదని తెలుపుతున్నది. ఎండిపోయిన కొన్ని కాల్వలలో మూడు నాలుగు అడుగుల లోతువరకు నీరు వచ్చిందట.

ఫీల్డుమార్షల్ అచిన్‌లెక్ నిలువెత్తు బొమ్మ

లండన్, జూన్ 17

80వ జన్మదినోత్సవము గుర్తుగా ఫీల్డుమార్షల్ సర్ క్లాడ్ అచిన్‌లెక్‌కు సేనాపతి దుస్తులతో వారి నిలువెత్తు బొమ్మను భారత సైన్యంలో ఇది వరకు పనిచేసిన అధికారులు బహూకరించనున్నారు. భారత సర్వసైన్యాధిపతిగా ఫీల్డుమార్షల్ అచిన్‌లెక్ ఇది వరకు పనిచేసినారు. భారత సైన్యముతో చాలాసంబంధం ఉన్నది వారికి. 1904లో ఇండియాలోనే సైన్యంలో వారి ఉద్యోగం ప్రారంభమయినది. వారి పుట్టినరోజు జూన్ 26. కాని బొమ్మ అప్పటికి తయారు కాదు. కనుక అక్టోబరులో బహూకరించాలనుకొంటున్నారు. బొమ్మను శ్రీ ఎడ్వర్డు సియాగో తయారు చేస్తున్నారు.

పశ్చిమ పాకిస్తాన్ తుఫానులో250మంది మృతి

పంటలకు, ఆస్తికి, పశువులకు జరిగిన నష్టం 2 న్నర కోట్లని అంచనా

కరాచీ, జూన్ 17

పశ్చిమ పాకిస్తాన్‌లోని హైద్రాబాదు ప్రాంతమందు గతవారాంతంలో సంభవించిన తీవ్రమైన తుఫానువల్ల మరణించిన వారి సంఖ్య 250 వరకూ పెరిగినట్లు తెలుస్తున్నది.

హైదరాబాద్ డివిజన్‌లో 195 మంది చనిపోయినట్లు, కార్పర్కర్ జిల్లాలో మరో 100 మంది చనిపోయినట్లు అధికారులద్వారా తెలుపబడినది.

తుఫానువల్ల 8 వేల గృహాలు దెబ్బతిన్నాయి. గతగురువారం, శుక్రవారం సంభవించిన తుఫానులో పండలాది పశువులు కూడా నష్టమైనాయి.

తుఫాను వల్ల వార్తాసౌకర్యాలు, రాకపోకల సౌకర్యాలు ధ్వంసమైనాయి. వాటిని క్రమంగా సముద్ధరించిన కొద్దీ తుఫాను ప్రమాదాల నష్ట సంఖ్య పెరిగిపోయింది.

ఈ తుఫానువల్ల పశువులకు, పంటలకు, ఇతరరకాల ఆస్తికి జరిగిన నష్టం అంచనా 25 మిలియన్ల రూపాయలుంటుందని తెలుస్తున్నది.

కాశ్మీర్ ఇండియా 'అవిభాజ్య' భాగమనడం పొరపాటని షేకబ్దుల్లా విచిత్రవాదన

శ్రీనగర్, జూన్ 17

కాశ్మీరులో ప్లెబిసైట్ ప్రకటించిన ఒక్కటే నిజమయిన ప్రతినిధి సంస్థ అని షేక్ మహ్మదు అబ్దుల్లా నిన్న ఇక్కడొక సభలో చెప్పారు.

కాశ్మీరు సమస్యపై ఎట్టి నిర్ణయం కూడా కాశ్మీరు ప్రజలపై రుద్దబడబోదని మరో సభలో అబ్దుల్లా చెప్పారు.

కాశ్మీరు ఇండియానుండి "వేరుచేయడానికి వీలులేని" భాగంగా చెప్పడం పొరపాటని, కాశ్మీరుప్రజలు దాన్ని ఆమోదిస్తే అది వేరుచేయడానికి వీలు లేనిదిగా చెప్పగలగవచ్చునని షేక్ అన్నారు.

కాశ్మీరు సమస్యతో మూడు పార్టీలు ముడివడి వున్నాయనీ, ఏదేని నిర్ణయంముగ్గురికీఇండియా-పాకిస్తాన్, కాశ్మీర్ ప్రజలకు ఆమోద యోగ్యం కావాలని ఆయనఅన్నారు-

.....

జాతినేతకు లలిత కళా అకాడమీ నివాళి

హైద్రాబాదు, జూన్ 17

జాతినేత, ప్రియతమ నాయకుడు పండిట్ జవహర్లాల్ నెహ్రూ నిర్యాణపట్ల సానుభూతిని వ్యక్తపరచడానికి గాను ఆంధ్ర ప్రదేశ్ లలిత కళా అకాడమీ, మరియు హైద్రాబాదు ఆర్టుసొసయిటీ ఆధ్వర్యాన జూన్ 16వ తేదీన ఆంధ్ర సారస్వత పరిషత్తు ఆవరణలో హైద్రాబాదు కళాకారుల, కళాప్రియుల సమావేశము జరిగినది.

అకాడమీ అధ్యక్షులు పార్లమెంటు సభ్యులూఅయిన శ్రీ ఎన్. నరోత్తమ రెడ్డి ఈ సంతాపసభకు అధ్యక్షత వహించారు.

స్వాతంత్ర్యోద్యమంలో, శాంతి ప్రజాస్వామ్యాల పరిరక్షణలో, లలిత కళల పరిపోషణలో స్వర్గీయులయిన మన ప్రధానమంత్రి నిర్వహించిన చరిత్రాత్మకమైన పాత్రను గూర్చి ప్రియులు నరోత్తమరెడ్డి,ఎల్.ఎస్. గుప్తా, అబ్దుల్ షహీద్‌ఖాన్, సయ్యద్ లీన్ మహమ్మద్, మధుసూదన్‌రావు, హనుమాన్ సూరి ప్రసంగించారు- ఈసమావేశంలో రెండునిమిషాలపాటు మౌనం పాటించి, సంతాప తీర్మానాన్ని ఆమోదించారు.

విద్యుచ్ఛక్తి సరఫరా

హైద్రాబాద్, జూన్ 17

హైద్రాబాదు జిల్లా చేవెళ్ల తాలూకా, పాశాద్ గ్రామంలో 28 వ్యవసాయ సర్వీసులకు సుమారు రూ. 78,350 ల వ్యయంతో విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి సరఫరా చేయడానికి సంబంధించిన ప్రతిపాదనను విద్యుచ్ఛక్తి విషయాల మండలి చీఫ్ ఇంజనీరు ఆమోదించారు.

కాంచన గంగా శిఖరాగ్ర చర్చలు

జపాన్ బృందానికి నేపాల్ ప్రభుత్వానుమతి

ఖాట్మండు, జూన్ 17

హిమాలయ శ్రేణిలోని కాంచన గంగ శిఖరాన్ని అధిరోహించడానికి నేపాల్ ప్రభుత్వం 14 మంది సభ్యులు గల జపాన్ పర్వతారోహక బృందానికి నిన్న అనుమతి నిచ్చింది. కాంచన గంగా శిఖరం 27555 అడుగుల ఎత్తు ఉంది.

టోకియోలోని అకడమిక్ అల్పయిన్ క్లబ్‌వారు ఈ పర్వతారోహణ పథకాన్ని ప్రకటించారు- తక్షిణ ముఖంగా వీరు ఈ శిఖరాన్ని అధిరోహిస్తారు- వచ్చే వసంతకాలంలో వీరే శిఖరారోహణ ప్రారంభిస్తారు.

28770 అడుగుల ఎత్తుగల లాంగ్‌టాంగ్ లిరంగ్ శిఖరాన్ని వచ్చే ఆకురాలు కాలంలో ఎవ్రెస్టు కు అడ్డుగు సభ్యులుగల ఒక ఆస్ట్రేలియన్ బృందానికి కూడా అనుమతి యివ్వబడింది. ఈ బృందంలో యిద్దరు స్త్రీలు కూడా ఉన్నారు. ఈ శిఖరం ఎవ్రెస్టియత్నాల్లో మునుపు మూడు ప్రయత్నాలు విఫలమైనాయి, ఇద్దరు జపానువారు, ఒక స్విస్సూ, ఇద్దరు ఇటాలియన్‌లు చనిపోయారు. ఈ యేడు వాతావరణ పరిస్థితులు బాగుండక ఒక జపాన్ బృందం ఈ శిఖరారోహణ ప్రయత్నాన్ని విరమించింది.

విజయవాడ వాతావరణం

విజయవాడ, జూన్ 17

విజయవాడలో గతవారం రోజులుగా వున్న తీవ్రవేడి వాతావరణం నేడు కొంతతగుడుట పడింది. అక్కడక్కడా పోలీసులు, స్పెషల్ ఆర్డర్లు పోలీసులూ భద్రతా చర్యలు తీసుకుంటూ వుండటం నేడు ఎక్కడా అగ్నిప్రమాదం జరగకపోవడం దీనికి కొంత కారణం కావచ్చును. పట్టణములో ఎక్కడవున్న కాటాకు పాకలూ, పందిళ్లూ, పూరిపాకలూ తీసివేస్తున్నారు- మళ్ళీ పడయినా ప్రమాదం జరుగుతుందేమోననే భయంతో కార్మికులూ, ఉద్యోగులూ, తమ తమ ఇండ్లకు ఎప్పుడు వెళ్ళివడదామా అనే ఆదుర్దాతో ఉంటున్నారు. ఆఫీసులలో పనిచేస్తున్నవారూ, కర్

కె. ఎ. అబ్బాస్, దిలీప్‌రాజ్, సురేఖ
నేడు అన్ని ఆటలలో స్టేజిపై కనుపించెదరు.
షెహర్ ఔర్ సప్నా
దిల్‌షాద్ - హైదరాబాద్
అజంతా - సికింద్రాబాద్
నేడు 3 ఆటలు: 3-30, 6-30, 9-30

10వ సంయుక్త వారం!



అశోక్ - హైదరాబాద్
ఆటలు: 2-30, 6-00, 9-30.
తెలుగులో పండిత నెహ్రూ అంత్యక్రియల చిత్రం చూపబడుచున్నది.
ప్యారడైజ్ - సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
పండిట్ నెహ్రూ అస్థి నిమజ్జన వార్తా చిత్రం చూపించబడుచున్నది.

రేపటినుండి
కమల్ తాజ్‌మహల్
హైదరాబాద్ మల్లేపల్లి
సర్గమ్ చిత్రాన్స్:
రుస్తుమ్ రోమ్
తా: దారాసింగ్, విజయచౌదరి, ఆజాద్, సన్ ఆఫ్ కాంగ్.
నేడే ఆఖరి రోజు
ప్యాలెస్ - హైదరాబాద్
ఆటలు: 3-30, 6-00, 9-30
నెహ్రూ "ఆఖరి అధ్యాయం" ప్రారంభించి అస్థినిమజ్జన వరకు వార్తా చిత్రం నేడు మాత్రమే చూపబడును.
—డిలక్స్ ఫిలిమ్స్ విడుదల.



హైదరాబాద్-ఎ
శుక్రవారం జూన్ 19
405.4 మీ (740 కిలోసై)
ఉ॥ 6-30 సుప్రభాతం, కార్యక్రమ వివరణ 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని: లక్ష్మీనారసింహస్తోత్రం, 6-55 సూక్తిముక్తావళి, ఖురాన్-ఇ-షెరీఫ్, 7-00 తె-వా, 7-15 సంకీర్తనం (భక్తి పాటలు), 7-21 గాంధీమార్గం, 7-45 మానిక్ రావ్ రాయ చూర్ కర్; ఖయాల్ 8-00ఆం-వా, 8-15బృందగానం, 8-30 కనకవల్లి మహాలింగం, 9-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము (విజయవాడ నుండి రిలే) 1-00 వనితావాణి (విజయవాడనుండి రిలే), 1-40 హిం-వా, 1-50తె-వా, 2-00 హైదరాబాద్ రిలే, 2.10 ఉ-వా, 2-20 హైదరాబాదు రిలే, 2-30 ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 పాంతీయ వార్తలు, 6-15 వస్త్రాంశము, 6-20 మరాఠీ లోతలకు, 7-00 తె-వా, 7-15 బాపూ నే కహోథా భగవద్గీతా మేరిమన్ హైప్రసంగం హిందీ, 7-30 హైదరాబాదు రిలే, 7-45కర్ణాటక సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 8-55 వస్త్రాంశం 9-00 ఆం-వా, 9-15 ఉ-వా, 9-30 సాహిత్యనందిని (విజయవాడ నుండి రిలే), 9-45 మానిక్ రావు రాయ చూర్ కర్; ఖయాల్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి, జనగణమన.

హైదరాబాద్-బి
89.42 మీ (8955 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
ఉ॥ 6-30 హైదరాబాద్ ఎ రిలే 7-45 ప్రసార సమాప్తి.

10వ వారం! బసంత్ హైదరాబాద్ అంజలి సికింద్రాబాద్
మీ హృదయాలపై గాఢమైన ముద్రవేసే మహత్తర చిత్రం!
మాగామనసులు
బసంత్ అంజలి
2-30, 6-15, 9-30 6-15, 9-30
రెండు థియేటర్లలో నెహ్రూ అస్థి నిమజ్జన వార్తా చిత్రం చూపించబడుచున్నది.

6వ సంయుక్త వారం!
కె. ఆర్. ప్రొడక్షన్స్: తీటలమీది పెళ్ళి
తా: జగ్గయ్య, చలం, రమణమూర్తి, రమణారెడ్డి, గుమ్మడి, పి. ఎస్. ఆర్. కుటుంబరావు, జానకి, కృష్ణకుమారి, హేమలత, సూర్యకళ.
నిర్మాత, దర్శకుడు: ఘంటసాల కృష్ణమూర్తి.
కమల్ రాజేశ్వర్
హైదరాబాద్ సికింద్రాబాద్
ఆటలు: 3-30, 6-15, 9-30
కమల్ - హైదరాబాద్‌లో పండిత నెహ్రూ అంత్యక్రియల చిత్రం చూపబడుచున్నది.
—ఉషా ఫిలిమ్స్ విడుదల.

నేటిరాత్రి నేటిరాత్రి
ఉషా ఫిలిమ్స్ రమణీ పిక్చర్స్
దొంగనోట్లు
తా: బి. సరోజాదేవి, ఎమ్. జి. రామచంద్రన్, నంబియార్, అశోకన్.
రీగల్ రాహత్
హైదరాబాద్ ముషీరాబాద్
ఆటలు: 3-00, 6-15, 9-30
స్థానిక పండిత నెహ్రూ అంత్యక్రియలకు సంబంధించిన పూర్తి నిడివి డాక్యుమెంటరీ రీగల్‌లో చూపబడుతున్నది.
—ఉషా ఫిలిమ్స్ విడుదల.

జూన్28న జంటనగరాలలో పోలింగ్

555 పోలింగ్ బూత్‌ల ఏర్పాటు

హైదరాబాదు, జూన్ 17

హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ యొక్క 88 స్థానాలకు సభ్యుల ఎన్నుకునేందుకు ఈనెల 28న దాదాపు 541474 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనగలరు కార్పొరేషన్‌కు అర్హులు సభ్యులు ఇద్దరికే పోటీలేకుండా ఎన్నుకోబడినందున ఆ మున్సిపల్ నియోజకవర్గాలలో పోలింగ్ జరుగదు. మిగతా నియోజకవర్గాలలో 555 పోలింగ్ బూత్‌లు ఏర్పరచబడినవి. డబీర్‌పూరా, అంబర్‌పేట, జమిస్తాన్‌పూర్, చంచలగూడా నియోజకవర్గాలు ద్విసభ్యపువి. కవాడిగూడా సుల్తాన్ బజారు నియోజకవర్గాలు చిన్నవి. పోటీలేకుండా ఎన్నికయిన అర్హులు మున్సిపల్ కౌన్సిలర్లలో ముగ్గురు సికింద్రాబాదు ముగ్గురు హైదరాబాదుకు చెందినవారు వీరంతా కాంగ్రెస్ వారే.

యుగోస్లావియాలో నైలాన్ కర్మాగారం

బ్రిటిష్ సంస్థ నిర్మించే కంట్రాక్టు

లండన్, జూన్ 17

20లక్షలపౌన్లు విలువచేసే నైలాన్ కర్మాగారం ఒకదానిని బ్రిటన్‌లో ఒక సంస్థనుంచి యుగోస్లావియా కొనవున్నది. ఇందుకుసంబంధించిన కంట్రాక్టుపై బెల్‌గ్రేడ్‌లోని ఇన్‌వెస్టుమెంటుఇంపోర్టు హైపాలిమర్ పెట్రోకెమికల్ ఇంజనీరింగ్ లిమిటెడ్ అనే బ్రిటిష్ సంస్థ సంతకాలు చేసినవి. యంత్రాలను బ్రిటన్‌లోతయారుచేస్తారు. అమెరికా, జపాన్‌లతో సహా 50 దేశాలలో నైలాన్ కర్మాగారాలను విడర్స్ సంస్థ నిర్మించినది.

49.02 మీ (6120 కిలోసై)
8-00 హైదరాబాద్ ఎ రిలే, 9-00 ప్రసార సమాప్తి.
42.02 మీ (7140 కిలోసై)
(హైదరాబాద్ మాత్రమే)
మ॥ 12-30 హైదరాబాదు ఎ రిలే, 2-00 వాతావరణ సూచన, కనకవల్లి మహాలింగం 2-30 ప్రసార సమాప్తి.
60.12 మీ [4990 కిలోసై]
సా॥ 6-00 హైదరాబాద్ ఎ రిలే, 6-20 గ్రామస్థుల కార్యక్రమము 7-00తె-వా, 7-15 గ్రామస్థులకార్యక్రమము, 7-30 ఆయభేరి రూపకం (మద్రాసునుండి రిలే), 7-45 హైదరాబాద్ ఎ రిలే, 9-15 వర్తమాన విషయాలు, 9-25 విరామ సంగీతం 9-30 హైదరాబాద్ ఎ రిలే, 9-45 వోలేటి వెంకటేశ్వర్లు, 10-30 హైదరాబాద్ ఎ రిలే. 1-35 వాతావరణ సూచన ప్రసార సమాప్తి. జనగణమన.

హైదరాబాదు-సి
245.9 మీ (1220 కిలోసై)
వివిధభారతి (రిలే)
విజయవాడ
357.1 మీ (840 కిలోసై)
ఉ॥ 6-30 సుప్రభాతం, 6-40 ఆం-వా, 6-45 భక్తి రంజని, (హైదరాబాద్ నుండి రిలే, 6-55 సూక్తిముక్తావళి 7-00 తె-వా, 7-15 ప్రసార విశేషాలు, 7-20 గాంధీ మార్గము (హైదరాబాదు నుండి రిలే): 7-45 అన్నవరపురామస్వామి; వయొలిన్, 8-00 ఆం-వా, 8-15 లలిత సంగీతం (హైదరాబాదు నుండి రిలే), 8-30 హైదరాబాద్ రిలే, 9-00 ప్రసార సమాప్తి.
మ॥ 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 వనితావాణి, 1-40 హిం-వా, 1-50తె-వా, 2-00 వాతావరణసూచన, ప్రసార సమాప్తి.
సా॥ 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 వస్త్రాంశము, హైదరాబాద్ నుండి రిలే, 6-20 గ్రామస్థుల కార్యక్రమం, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 జయభేరి రూపకము (మద్రాసు నుండి రిలే, 7-45 సంగీత కచేరీ (మద్రాసు నుండి రిలే), 8-55 వస్త్రాంశం 9-00 ఆం-వా 9-15 వర్తమానవిషయాలు, 9-25 స్వరలహరి, 9-30 సాహిత్యనందిని, 9-45 అన్నవరపు రామస్వామి వయొలిన్, 10-30 ఆం-వా, 10-35 వాతావరణసూచన, ప్రసారసమాప్తి. జనగణమన.

విజయవాడ-బి
200 మీ (1500 కిలోసై)
వివిధ భారతి (రిలే
కడప
265.5 మీ (1130 కిలోసై)
విశాఖపట్నం
322.6 మీ (930 కిలోసై)
సా॥ 6-00 నుండి రా॥ 9-30 వరకు

మాచర్ల గ్రామ పంచాయతి

మహబూబ్‌నగరు, జూన్ 17

మాచర్ల గ్రామపంచాయతి ఎన్నికలు జరిగి సర్పంచ్‌గా శ్రీ పి. జి అద్యన్న, ఉపసర్పంచుగా మాదుగుండు హంపయ్య, ఎన్నికయ్యారు.

ఎన్నికైన యితర సభ్యుల పేర్లు ఇవి: దోంగురు పుశేనుసాబు, శ్రీనివాసులురావు, ఇ. ఇరుపయ్య పి. జి శీలప్ప ఎం. బుడ్డమ్మ అత్తమ్మ హరిజన్ తిక్కన్న పంచాయతీలో దాదాపు 80 శాతం పోలింగ్ జరగడము విశేషము. సర్పంచుగా శ్రీ పి. జి అద్యన్నతో పోటి చేసిన శ్రీ బి నారాయణప్ప ఓడిపోయారు శ్రీ నారాయణప్ప తరపున నిలబెట్టబడిన అభ్యర్థులందరిలో శ్రీ హరిజన్ తిక్కన్న తప్ప అందరు ఓడిపోయారు. శ్రీ అద్యన్న పక్షానికి 8 స్థానాలు లభించినవి.

140 మంది టిబెట్ కాందిశీకుల ప్రవేశం

దలైలామా ప్రత్యేక విజ్ఞప్తిపై అనుమతి

గోరఖపూర్, జూన్ 17

పశ్చిమ నేపాల్‌లోని బైరాహ్‌వా అను ప్రదేశంవద్ద గత శనివారము నాడు 140 మంది టిబెటన్ కాందిశీకులు భారత భూభాగంలోకి ప్రవేశించారు. ఈ కాందిశీకులు దాదాపు తిండిలేక బాధపడుతున్నారు. దలైలామా భారత ప్రభుత్వానికి పంపిన విజ్ఞప్తి ననుసరించి ఈటిబెటన్ కాందిశీకుల ప్రవేశానికి భారత ప్రభుత్వం అనుమతించింది. వీరిని దలైలామా ప్రతినిధికి అందజేశారు.

వీరిలో 8 మంది శిశువు అనారోగ్య స్థితిలో ఉన్నందున ఆసుపత్రిలో చేర్పబడ్డారు.

తూర్పు పాకిస్తాన్‌లో అల్పసంఖ్యాకుల ఆస్తులు

ఢాక్కా, జూన్ 17

ప్రభుత్వ అనుమతి లేకుండా అల్పసంఖ్యాకుల స్థిరాస్తుల అమ్మకం కొనుగోలును ఎవరూ చేయరాదని నిషేధించే తూర్పుపాకిస్తాన్ కల్లోల ప్రజల ఆర్డినెన్స్‌ను తూర్పు పాకిస్తాన్ శాసన సభ ఆమోదించింది.

శాసనమండలికి పదిస్థానాలు కాంగ్రెసు గెల్పు

హైదరాబాదు, జూన్ 16

ఆంధ్రప్రదేశ్ శాసనమండలికి రెండేళ్ల కొకమారు జరిగే ఎన్నికలలో స్థానిక సంస్థల నియోజక వర్గాల నుండి పదిస్థానాలను కాంగ్రెసు గెల్చు

[illegible] స్థానిక సంస్థల నియోజక వర్గపు రెండు స్థానాలు ఫలితాలు ఇంకా వెల్లడికాలేదు. కాంగ్రెసు హైదరాబాద్ నుండి, ఖమ్మం నుండి ఒకస్థానం పోటి లేకుండా గెల్చుకున్నది. వరంగల్ నుండి రెండు, మహబూబ్‌నగరం నుండి రెండు, మెదకునుండి ఒక స్థానాన్ని కాంగ్రెసు గెల్చుకున్నది. నెల్లూరునుండి కాంగ్రెసు, స్వతంత్రపార్టీ నుండి ఒక స్థానాన్ని కృష్ణా జిల్లా నుండి కమ్యూనిస్టుల నుండి ఒక స్థానాన్ని గెల్చుకొన్నది. కృష్ణాజిల్లా నుండి ఓడిపోయిన వారు:- జి. కృష్ణమూర్తి శ్రీమతి వల్లభనేని కమలాకుమారి మహబూబునగరం:- కె. రామచంద్రారెడ్డి, కె. సుబ్రహ్మణ్యంనాయుడు మెదక్ లక్ష్మారెడ్డి.

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘం

కార్యవర్గ సమావేశం

హైదరాబాద్, జూన్ 17

ఆంధ్రప్రదేశ్ గ్రంథాలయ సంఘ కార్యనిర్వహణ సమితి సమావేశం ఈనెల 12 వ తేదీ సాయంత్రం హైదరాబాదులో హిమాయత్‌నగరు నందలి తెలుగుదేశం ప్రెస్ కార్యాలయంలో జరిగినది. సంఘాధ్యక్షులు శ్రీకోటాటి నారాయణరావుఅధ్యక్షతవహించారు.

భారత జాతికి తన జీవితాన్ని అంకితం జేసిన మన నాయకుడు శ్రీజవహరులాల్ నెహ్రూ ఆకస్మిక మరణానికి గాఢమైన సంతాపము వెలిబుచ్చుతూ భక్తిపూర్వకమైన శ్రద్ధాంజలిని సమర్పించి వారిఆత్మశాంతికై భగవంతుని ప్రార్థించారు. ఇటీవల దివంగతులైన ప్రముఖ భాషా సేవకులు శ్రీవఝ్ఝల చినసీతారామస్వామి. దేశబంధు శ్రీమతి దువ్వూరి సుబ్బమ్మ, సంఘ యావజ్జీవ సభ్యులు శ్రీఅలపాటిసూర్యనారాయణల మరణములకు సంతాపం వెలిబుచ్చబడింది.

స్వర్ణోత్సవాల నిర్వహణకు విశేషంగా త్వరలో ప్రాంతీయ కమిటీల నేర్పాటుచేయుటకును, మొదట తిరుపతిలో కార్యక్రమమును నిర్వహించుటకును తీర్మానించబడింది. జులై 31వ తేదీలోపల పూర్తి సభ్యత్వమునుచేర్చి రుసుమును, లోగడ చందా బాకీలను కార్యదర్శికి పంపునట్లు అన్నిశాఖలకును సర్క్యులర్లు పంపవలసినదిగను, ఏయే జిల్లాలలో శాఖలు నిర్మాణమైనవో పౌరగ్రంథాలయాల డైరెక్టరుగారికి, ఆయాజిల్లాల లోకల్ లైబ్రరీ ఆధారిటీల కార్యదర్శులకు తెలుపవలసినదిగను కార్యదర్శిని కోరడమైనది. ఇట్టి సమాచారము అందుపరకు ఏజిల్లా లోకల్ లైబ్రరీ ఆధారిటీ కార్యదర్శిగాని ఆం. ప్ర. గ్రం. సంఘము శాఖ ప్రతినిధ్యము కొరకు యెవరితోను వ్యవహరించారాదని కోరడమైనది.

గ్రంథాలయ సర్టిఫికెట్టు కోర్సు నిర్వహణ విషయములో ఉపసంఘమువారు తయారుజేసిన నివేదికను లైబ్రరీ డిపార్టుమెంటుప్రతినిధితో కలసిచర్చించి తుది నిర్ణయము చేయుటకు తీర్మానించబడింది.

ఆచార్య వినోబా భావేతో ప్రధాని శాస్త్రి సమావేశం

వివిధాంశాలపై రెండు గంటల చర్చ

వార్ధా, జూన్ 17

ఆచార్య వినోబాభావేను తాము కలువగలిగిన దుకు ఎంతో సంతోషముగా ఉన్నదని ప్రధాని లాల్ బహదుర్ శాస్త్రి తెలిపారు. శ్రీ శాస్త్రి రెండుగంటలసేపు ఆచార్య వినోబాభావేతో వివిధాంశాలపైనిన్నసంప్రదించారు.

శ్రీ శాస్త్రినిన్న ఇక్కడికి రాగానేపది మైళ్ళ దూరంలోగల ఉమ్మి గ్రామానికి వెళ్ళి అచ్చట వినోబాభావేను కలుసుకున్నారు. వినోబాభావే ఆరోగ్యాన్ని విచారించి ఇరువది నిమిషాలు మాట్లాడినతర్వాత ప్రధాని మధ్యాహ్న భోజనానికి వెళ్ళారు మధ్యాహ్నం రెండు గంటలకు శ్రీ శాస్త్రి వినోబాభావేతో సంప్రదించారు. ప్లానింగ్ కమిషన్ సభ్యులు శ్రీమన్ నారాయణ గూడా వీరి సమావేశంలో పాల్గొన్నారు.

శ్రీ శాస్త్రి పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ తాను వినోబాభావేతో కాశ్మీర్ ఇండియా చైనా వివాదాన్ని గూర్చి చర్చించామన్నారు.

వినోబాభావే దేశం ఎదుర్కొంటున్న వివిధసమస్యలపై తమ అభిప్రాయాల తెలిపారు- తాము మాట్లాడిన అన్ని విషయాల వెంటనే చెప్పడము కష్టమని ప్రధాని లాల్ బహద్దర్ పత్రికా ప్రతినిధులతో అన్నారు- వినోబాభావే భారతదేశములో జరిగే సంఘటనలతోనే కాక విదేశాలలోని వివిధపరిణామాలగమనిస్తూనేఉన్నారని వీరితో వివిధాంశాలను చర్చించడము తమకు ఎంతో ఆనందముగా వున్నదని ప్రధానిఅన్నారు. చైనా-పాకిస్తాన్‌లు మన పొరుగురాజ్యాలని వాని తో స్నేహసంబంధాల పర్వరచుకోనడము అవసరమని అన్నారు.

తిరిగి ఢిల్లీ ప్రయాణం

నేడు శ్రీ శాస్త్రి మళ్ళీ నాగపూరు చేరుకొని ప్రత్యేక విమానంలో ఢిల్లీ వెళ్ళారు. రాజఘాట్ నుండి సోన్‌గావ్ విమానాశ్రయానికి ఓపెన్ కారులో వెళ్తుంటే వందలాది ప్రజలు ఇరువైపక్కల నిలువబడి హర్షధ్వానాలు చేశారు, మహారాష్ట్ర ఆర్థిక మంత్రి శ్రీ ఎస్. కె. పాంఖాడే, ప్లానింగ్ కమీషనరు సభ్యుడు శ్రీ మన్నారాయణలు అధికార అనధికార ముఖ్యులు వీడ్కోలుఇచ్చారు.

రౌద్రుల బండి క్రింద పడి బాలిక దుర్మరణం

(మా ప్రత్యేక విలేఖరి)

వనపర్తి, జూన్ 17

ఈనెల 14 వ తేదీన స్థానిక బస్ స్టాండు ముందు ఒక యెనిమిదేండ్ల బాలిక యెద్దుల బండి క్రిందకు వచ్చి మృత్యువాత పడింది.

బడుకుర్మక్క అనువామెకూతురైన యీ బాలిక యెద్దులబండిపై కూర్చుని ప్రయాణిస్తూ బస్సు స్టాండు ముందే బండి దిగబోయి ప్రమాదవశాత్తు బండి చక్రంక్రిందకు వచ్చిందని, బండి చక్రం కడుపును దగ్గరగా వత్తివేసిందని, బాలిక కడుపునొప్పిగా వున్నట్లు తెలుపగా వెంటనే స్థానిక ఆసుపత్రికి చేర్చారని తెలిసింది. మరునాడు ఆసుపత్రిలో ఆబాలిక చనిపోయింది.

కమ్యూనిస్టు ఉద్యమంలో చీలికలు:

ప్రపంచ కమ్యూనిస్టు, కార్మిక పార్టీల సమావేశం జరగాలి

భారత కమ్యూనిస్టుపార్టీ జాతీయ మండలి పునరుద్ఘాటన

న్యూఢిల్లీ, జూన్ 17

కమ్యూనిస్టు ఉద్యమంలోని విభేదాలను నిర్మూలించడానికై ఎట్టి కాలవిలంబనం కాలించకుండా ప్రపంచ కమ్యూనిస్టు మరియు కార్మికుల పార్టీల సమావేశం ఏర్పాటు కావాలని భారత కమ్యూనిస్టు పార్టీ జాతీయ మండలి నిన్న పునర్యోచన చేసినది.

1960 లో మాస్కోలో జరిగిన ప్రపంచ సమావేశం లేదా మామూలుగా అంగీకరించేపద్ధతిలో సన్నాహక కమిషన్‌ను ఏర్పాటుచేయాలనిజాతీయ మండలి తీర్మానంలో పేర్కొన్నది.

శాంతి, ప్రజాస్వామ్యం, జాతీయ స్వాతంత్ర్యం మరియు సామ్యవాదము కోసం సాగుతున్నపోరాటం పైప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంలోని తీవ్ర విభేదాలు పరిణామాలు కలిగిస్తున్నాయని ఈ మండలి పేర్కొన్నది. సోషలిస్టు శిబిరం ఐక్యతను ఆ విభేదాలు బలహీనపర్చడమే కాకుండా, పెక్కు కమ్యూనిస్టు పార్టీల ఐక్యతకు ప్రమాదాన్ని కల్గించాయి.

81 దేశాల పార్టీలు ఆమోదించిన ప్రకటనను పునరుద్ఘాటించడానికేవచ్చే ప్రపంచ సమావేశం యొక్క ఉద్దేశ్యం పరిమితంకాలేదనిమండలి పేర్కొన్నది

1960 అంతంనుండి ప్రపంచములో ఏర్పడ్డ పరిణామాలను; శాంతి ప్రజాస్వామ్యం, జాతీయ స్వాతంత్ర్యము, సోషలిజం కోసం ప్రపంచం సాగించే పోరాటపు అనుభవాలను; సోషలిస్టు దేశాలమధ్య ఆర్థిక సహకారాన్ని; మాస్కో ప్రకటన అనంతరం యేర్పడ్డ పార్టీ అంతర్ సంబంధాల సమస్యలను సమీక్షించడం ఈ సమావేశం యొక్క లక్ష్యమని మండలితీర్మానంలో పేర్కొన్నది.

1960 లో మాస్కోలో కైకొన్న ప్రకటనను అమలుపరచడానికి, దాన్ని సుసంపన్నం కావించడానికి ఇలాంటి సమావేశం దోహదపడుతుందన్న విశ్వాసాన్ని మండలి వ్యక్తపరచినది.

మార్క్సిజం - లెనినిజం, మరియు ప్రోలిటేరియన్ ఇంటర్‌నేషనలిజమ్ పాటిపడికై ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమంయొక్క ఐక్యతను సాధించడానికి కూడా ఇది దోహద పడుతుందని పేర్కొనబడినది.

మాయమైన విదేశీయులు వాడుకొన్న విమానం

బొంబాయి పోలీసులకు లీడ్స్ నుండి సహాయానికై విజ్ఞప్తి

లీడ్స్ (ఇంగ్లండు), జూన్ 17

లీడ్స్ నగరంలో ఒక విమానం కనిపించడంలేదనీ దాని ఆచూకీ తీయడానికి సహాయపడవలసిందనీ లీడ్స్ నగరంనుండి భారతదేశములోని బొంబాయి నగరపోలీసులకు నిన్న టెలిఫోన్ పంపబడింది. ఆ కనిపించని విమానము బిలువ 17వేల స్టెర్లింగ్‌లుంటుందట. ఈ విమానం జూన్ 2వ లీడ్స్ విమానాశ్రయంనుండి బైలుదేరింది. ఆవిమానం బొంబాయి సమీపాన ఒక బీచ్ వద్ద ఇంధనంలేక వదిలివేయబడినట్లు ఇక్కడ పేర్కొనబడింది. ఈ విమానాన్ని ఒక నెలలోజులపాటు 700స్టెర్లింగ్‌లుఇచ్చి పూల్ బాట్ అనువాతడు వాడకానికి తీసుకున్నాడట. ఆసలీవిమానం విలియమ్స్ ఏర్ ఛార్టర్ ఆఫ్ యార్క్ అను సంస్థది.

ఆవిమానం స్థితిగతులేలా ఉన్నదీ తెలుపాల్సిందనీ విమానానికి పోలీసు కావలా ఉంచాల్సిందనీ లీడ్స్ నుండి ఆ విమానంకంపెనీ బొంబాయి పోలీసుల్ని కోరిది.

బ్రిటిష్ గయానాకు సమితి పరిశీలక బృందం

ఉథాంట్‌కు ప్రధాని చెడ్డీజగన్ విజ్ఞప్తి

జార్జిటౌన్, జూన్ 17

బ్రిటిష్ గయానా ప్రధాని డాక్టర్ చెడ్డీజగన్ ఐక్యరాజ్య సమితి ఉన్నత కార్యదర్శి ఉథాంట్‌కు ఒక కేబుల్ పంపుతూ బ్రిటిష్ గయానాలోని కొందరు మంత్రులతో సహా అసెంబ్లీ సభ్యులను గవర్నర్ నిర్బంధించినసమస్యపై పరిశీలన జరుపడానికి సమితి పరిశీలక బృందాన్ని పంపాలని కోరాడు.

గవర్నర్ సర్ రిచర్డ్ లుయిస్ అత్యవసరాధికారాల్ని వినియోగించుకొని డిప్యూటీ ప్రధాని బిండ్లీజెన్‌ను వ్యవసాయ మంత్రిని కొందరు అసెంబ్లీ సభ్యులను నిర్బంధించాడు.

సమితి పరిశీలక బృందం కాలనీ రాజ్యాంగ రాజకీయసమస్యల్నికూడా పరిశీలించాలని ఆయన కోరాడు.

ఇకపైనుండి రోజూ పాఠశాలల్లో 5న్నర గంటల పని

హైదరాబాద్, జూన్ 17

పనిచేసే రోజుల్ని 200 నుండి 220 వరకు పెంచివర్తమాన విద్యాసంవత్సరం నుండి ఆంధ్రప్రదేశ్ పాఠశాలలలో రోజొక్కంటికి పనిచేసే గంటలను సర్దుబాటు చేశారు. ఇకపై నుండి రోజూ 5న్నర గంటల పాటు పాఠశాలలు పనిచేస్తాయి. అంటే సంవత్సరానికి 1200గంటలుపనిచేస్తాయి.

వారంలో వర్కింగు గంటలను పెంచవలసిన ఆవశ్యకతగురించి కేంద్ర విద్యామంత్రిత్వశాఖ వివిధరాష్ట్రాలకు సర్క్యులర్లు జారీచేసి ఉంది.

నిజామాబాద్ జిల్లాలో వర్షాభావం

చెరకుపంటకు దెబ్బతగిలే సూచన

(గోలకొండ పత్రిక ప్రత్యేక ప్రతినిధి)

నిజామాబాద్, జూన్ 17

నిజామాబాద్ జిల్లాలో గతసంవత్సర నవంబరు నెలనుండి వర్షాలులేవు. నిజాంసాగరు చెరువుకిందఉన్న దాదాపు40 వేల ఎకరాల చెరుకుపంట దెబ్బతిన్నదనీ, ప్రతిఎకరమునకు 10 టన్నుల చెరుకు తక్కువపండే పరిస్థితి ఏర్పడినదనీ కొన్ని గ్రామాలందు చెరుకుపంట పూర్తిగా దెబ్బతిన్నదనీ, రెండుమూడు వారములలో మంచివర్షము పడనట్లయితే పూర్తి గానష్టము వాటిల్లుననీ జిల్లాకాంగ్రెస్ అధ్యక్షులు డా॥ కె.వి. రెడ్డి తెలియజేస్తున్నారు.

ఈసంవత్సరము బావులలో నీరు కూడా ఎండిపోయినదనీ, త్రాగుటకు నీరుకొరతకూడ ఏర్పడినదనీ ఆయన చెప్పారు.

రవాణాకు తేలిక విమానం

లండన్, జూన్ 17

రకరకాలపనులకూ ఉపయోగపడే తేలిక రవాణా విమానము "పార్టు సైక్లాన్" ఆకాశయానాన్ని ఇండియాతోసహా కామన్ వెల్త్‌లోని ఏడు దేశాల ప్రతినిధులు చూచినారు. 4,000పౌన్లు సరకులతో గంటకు 178 మైళ్ళు పోతుంది. ఈరకం విమానము చిన్నచిన్న విమానాశ్రయాల మధ్య సరకులను, పశువులనూ, సాయుధ సైనికులనూ చేరవేయడానికి బాగా పనియోగపడుతుంది.

అసిస్టెంట్లుగా యు. డి. సి. ల వ్యవహరణ

మద్రాసు ప్రభుత్వ నిర్ణయం

మద్రాసు, జూన్ 17

మద్రాసు రాష్ట్రంలోని ప్రభుత్వ కార్యాలయాల్లో ఉండే అండర్ డివిజన్ క్లర్కులందరను ఇకపై అసిస్టెంట్లుగా వ్యవహరించాలని మద్రాసు ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది.

ప్రస్తుతానికి ఈ నిర్ణయం సెక్రటేరియట్‌లో పనిచేసే అప్పరు డివిజన్ క్లర్కులకు వర్తిస్తుంగని రెవెన్యూబోర్డు, కలెక్టరేట్లు, యా శాఖల అధినేతల కార్యాలయాల్లోని అప్పరు డివిజన్ క్లర్కులకు కూడా వస్తుర్తిందనీ ప్రభుత్వ ప్రతినిధి ఒకరు తెలియజేశారు

లోయరు డివిజన్ క్లర్కుల్ని ఇక నుండి క్లర్కులని పిలుస్తారు.

ఈ మార్పునకై మద్రాసు రాష్ట్రములోని యు-డి-సిలు పదేళ్ళుగా ఆందోళన చేస్తున్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
హైదరాబాద్ యొక్క పాత ఫర్నిచర్
వేలం అమ్మకం
హైదరాబాద్ సుల్తాన్‌బజార్‌లోని బ్యాంక్ ఆవరణలో 21-6-64 ఆదివారం ఉ॥ 10-30 గం. పాత ఫర్నిచర్, వుడెన్ కౌంటర్లు, ఆఫీసు టేబుల్స్ చిన్న పెద్ద సైజులలో కుర్చీలు, సోఫాసెట్, తెంచీలు, స్టూల్స్, స్క్రీన్స్ మొదలగువాటిని వివిధ లాట్లలో బహిరంగవేలం ద్వారా అమ్మబడును.
బ్యాంకు పనివేళలలో 20-6-64 శనివారం తనిఖీ.
కె. మూసా అండ్ సన్స్
ఆక్షనీర్స్, ఫోన్: 44111

ఆంధ్ర మెట్రిక్
(తెలుగు మీడియం)
1965 సంవత్సరమునకు తరగతులు ప్రారంభమైనవి.
ఇతర మీడియమ్‌లు: ఇంగ్లీషు మరియు ఉర్దు.
సమయం: సా॥ 6-0 నుండి 9-0 గంటలు
ప్రవేశం: అన్వరుల్ ఉలూమ్ స్కూల్ భవనం నాంపల్లి.
పోస్టల్ ట్యూషన్ మరియు అఫిలియేషన్ గలదు.
ప్రాస్పెక్టసులకు మనియార్డరుద్వారా 50 న. పైసలు పంపిన హెడ్డాఫీసు నుండి పొందవచ్చును.
దేశీయ బహుళార్థ సాధకమైన సంస్థలో నమ్మకంతో చేరండి.
ఎమ్. ఎ. బసిత్, M. COM. LL. B.
ప్రిన్సిపాల్
ఎ. బి. ట్యుటోరియల్ కాలేజ్
హెడ్డాఫీసు: జాంబాగ్, హైదరాబాద్-12
బ్రాంచి: అన్వరుల్ ఉలూమ్ హైస్కూల్ బిల్డింగ్, నాంపల్లి, హైదరాబాద్

బిన్నీ వస్త్రం
కొనుటలో సమస్య వున్న యెడల
షోబోర్డ్
కు దయచేయండి
ముఖ్యముగా అన్ని రకముల బిన్నీ వస్త్రములకు మాత్రమే.
హౌసింగ్ బోర్డు కార్యాలయము యెదుట,
బషీర్‌బాగ్.
(AA)

వోటర్ల జాబితానుండి యావత్ కుటుంబసభ్యుల పేర్లు తొలగించబడిన వైనం!

హైదరాబాద్, జూన్ 17

చిత్తూరు జిల్లాలోని నాగిరి పంచాయత్‌లో శ్రీ డబ్ల్యు. కుప్పుస్వామి -రిట్ పిటిషనర్- పేరును వోటరుగా నమోదుచేసి, ఆయన నామినేషను పేపరును ఆమోదించిన తర్వాతనే నాగిరి పంచాయత్‌కు ఎన్నికలు జరిపించాలని చంద్రగిరి ఆర్. డి. ఒ. అయినట్టి రిటర్నింగు ఆఫీసరును ఆదేశిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు డివిజన్ బెంచి ఉత్తర్వు జారీచేసినది-జస్టిస్ జగన్మోహన్ రెడ్డి, జస్టిస్ మరిఫొద్దిన్ అహమ్మదుతో కూడిన డివిజన్ బెంచి కూడుకుని ఉన్నది.

శ్రీ కుప్పుస్వామి నాగిరి గ్రామ నివాసి. అక్కడ ఆయన ఓటరు కూడా 1959లో పంచాయత్‌కు ఆయన పోటీ చేశాడు. ఈనెలవరకు ఆయన ఆపంచాయత్ సభ్యుడు కూడా. పంచాయత్ వ్యవహారాల్లో ఆయన ఎక్కువ ఆసక్తి కనపరచి, పంచాయతీలో కొనసాగుతున్న అవ్యాయాలను పేర్కొన్నకారణంగా, ఆయన పేరు మాత్రమే కాకుండా, ఆయన కుటుంబ సభ్యులు అందరి పేర్లుకూడా ఎట్టి నోటీసు లేదా విచారణ జరపకుండానే వోటర్ల జాబితానుండి తొలగించబడినవి. ఓటర్ల జాబితానుంచిఇలా అక్రమంగా తమపేర్లు తొలగింపబడ్డాయన్న విషయం. ఆయన తెల్సుకున్న వెంటనే వోటర్ల జాబితాలో తమ పేర్లు చేర్చవలసినదిగా కోరుతూ, గతఏప్రిల్‌లో ఆయన చంద్రగిరి ఆర్. డి. ఒకు దరఖాస్తు పెట్టుకున్నాడు. పెక్కురిమైండర్లు కూడా పంపాడు. అయితే ఎట్టి ఉత్తర్వులుకూడా జారీచేయబడలేదు. నాగిరి పంచాయత్ అధ్యక్షపదవికి పోటీ చేయడానికి ఆయన ఉద్దేశిస్తున్నందున, ఓటర్ల జాబితాలో తన పేరు చేర్చవలసినదిగా భారత రాజ్యాంగం 226నిబంధనకింద ఆయన హైకోర్టులో రిట్ పెటుకున్నాడు.

వాదనలు విన్నమీదటడివిజన్ బెంచ్ రిట్‌ను ఆమోదించి నాగిరి పంచాయత్ రిటర్నింగ్ ఆఫీసరుకు పైఉత్తర్వులు జారీ చేసినది.

రిట్ పిటిషనరు తరపున శ్రీ కె. వెంకటామయ్య వాదించారు.

క్రమ శిక్షణ పాటించని కాంగ్రెసు వాదులపై కఠిన చర్యలు

ప్రదేశ్ కాంగ్రెసు పర్యవేక్షకులు మీరహ్మదుఅలీఖాన్ హెచ్చరిక

-గోలకొండపత్రిక విలేఖరి-

జోగిపేట, జూన్ 17

జోగిపేట పంచాయతి సమితికి జరుగనున్న ఎన్నికల సందర్భములో ఆంధ్రప్రదేశు కాంగ్రెసు కమిటి పర్యవేక్షకులుగా రాష్ట్ర హోంశాఖమంత్రి శ్రీ మీరుఅహ్మద్ అలీఖాను జోగిపేట కాంగ్రెసు కార్యాలయములో జరిగిన సమావేశములో మాట్లాడుతూ సమితి ఎన్నికల విధానమును వివరించి క్రమశిక్షణను పాటించని కాంగ్రెసు వాదులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సమావేశముకు మెదకు జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ జగపతిరావు అధ్యక్షతవహించిరి: ఈసమావేశముకు మెదకుజిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీబాగారెడ్డి, శ్రీకె. నరసింహారెడ్డి. శ్రీమతి యస్.యల్. దేవి-ఎం.ఎల్.ఏ- శ్రీ యం-పాన్నయ్య మొదలగువారు హాజరైరి.

వ్యక్తిగత భేదాలను పార్టీలో పరిష్కారము చేసుకోవాలనీ పైకిమాత్రం పొక్కనివ్వరాదనీ అందరు ఏకాభిప్రాయానికివచ్చి ఎన్నికలను ఏకగ్రీవముగ జరుపుకోవాలని మీరహ్మదలీఖాన్ ఉద్బోధించారు. మెదకు జిల్లా పరిషత్తు అధ్యక్షులు శ్రీబాగారెడ్డి మాట్లాడుతు జోగిపేట పంచాయతీ సమితిలో ఏకగ్రీవంగా పంచాయతీకమిటీలు ఎక్కువ సంఖ్యలో ఎన్నికైనందున సంతృప్తిని ప్రకటించారు. కాంగ్రెసుపక్షమునుండి ఎం.ఎల్.సి.గా శ్రీయస్. లక్ష్మారెడ్డికి కాంగ్రెసుపార్టీ టికెటు యిచ్చినది కావున ఆయనను గెలిపించాలని కోరారు. జిల్లా కాంగ్రెసు అధ్యక్షులు శ్రీజగపతిరావు మాట్లాడుతూ మహత్తరమైన కాంగ్రెసు సంస్థలో భేదాభిప్రాయాలుఉండరాదనీ మాతృసంస్థను దృష్టిలో ఉంచుకొని ఎం.ఎల్.సి. గా నిలిచిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ యస్. లక్ష్మారెడ్డి గారిని గెలిపించాలని కోరారు. శ్రీరాజా రామచంద్రారెడ్డి శ్రీయస్. లక్ష్మారెడ్డి వర్గాల సర్పంచుల అభిప్రాయాన్ని లిఖితపూర్వకముగా సేకరించిన అనంతరం ఫలితాలు ప్రకటించగా శ్రీ యస్. లక్ష్మారెడ్డి వర్గానికి విజయముకలిగినది. అధ్యక్షులుగా శ్రీ కె. లింగారెడ్డి ఉపాధ్యక్షులుగా శ్రీ యస్- మాణిక్యరెడ్డి కోఆప్షన్ సభ్యులుగా యస్-చంద్రయ్య ఆర్య, యస్- మాణిక్యరెడ్డి, పురవెంకయ్య -కొర్పొలు- శ్రీ శ్రీంధ్ల బాగయ్య, యస్-సంగమ్మ, ఈశ్వరమ్మలను ఎన్నుకోవాల్సిందిగా పర్యవేక్షకులు తెలిపారు-

సిమెంటు పరిశ్రమ

హైదరాబాదు, జూన్ 17

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సిమెంటు పరిశ్రమను, పారిశ్రామిక వివాదాల చట్టం నిమిత్తమై 1964 జూన్ 21 వ తేదీనుంచి మరో ఆరునెలలవరకు ప్రజా ఉపయోగకరమైన సర్వీసుగా ప్రకటించింది.

రక్షణ సర్వీసుల్లోని వారికి కరవు భృతి

అధికార ప్రకటన వివరాలు

న్యూఢిల్లీ, జూన్ 17

రక్షణ సర్వీసులలోని వారికి కరవు భృతి రేట్లు సవరిస్తూ అధికార ప్రకటన వెల్వడింది. ఈ సవరింపు ఫిబ్రవరి నుండి అమల్లోకి వచ్చినట్లు ఆ ప్రకటనలో స్పష్టపరుపబడింది.

ఆఫీసర్ల రాంకు కన్న తక్కువ స్థాయివారు అదేస్థాయిలో ఉన్న సివిలియన్లకు లభించే కరవు భృతిలో మూడింటరెండువంతులు పొందుతారు.

జూనియర్ కమిషన్‌డ్ అధికారులు, కమీషన్డు అధికారుల గౌరవ రాంకులు పొందిఉన్నవారు, కమీషన్ అధికారులు నెలకు రు.600 కన్న తక్కువ జీతము పొందేవారికి సివిలియన్ ఉద్యోగులకు లభించే పూర్తి కరవు భృతి పొందుతారు.

సైనిక నర్సింగ్ శాఖలో కమిషన్డు ఉద్యోగాలు

న్యూఢిల్లీ, జూన్ 17

సైనిక నర్సింగ్ శాఖలో శాశ్వాతిక కమిషన్ల మంజూరు నిమిత్తము నర్సుల నద్దనుంచి దరఖాస్తులు కోరడమైంది. అవివాహితలు, విడాకులు పుచ్చుకొన్న లేదా ఇతర విధముగా వేరుపడిన స్త్రీలు లేదా భర్తవిహీనలయిన సంతానము లేని స్త్రీలు ఈ ఉద్యోగాలకు అర్హులు. వీరికి ప్రభుత్వం ఆమోదించిన అనుపత్రిలో శిక్షణపొందినట్లు సర్టిఫికేట్ ఉండాలి. నర్సుగానూ మంత్రసానిగానూ పూర్తి శిక్షణ పొందినట్లు వారిపేర్లు ప్రభుత్వం రిజిస్టరు చేసి ఉండాలి.

కేంద్ర రాష్ట్రప్రభుత్వశాఖలో పని చేస్తున్న నర్సులు ఆయా ప్రభుత్వ శాఖల ద్వారా డెప్యుటేషను పద్ధతిపై దరఖాస్తు చెయ్యవలసిఉంటుంది. వీరు రూ. 800-10-880 జీతపు స్కేలులో నియమితలవుతారు- ఇది కాక కరువుభత్యం మొదలయిన ఇతర అలవెన్సులు ఉంటాయి-

సైనిక దళాల వైద్యశాఖ డైరెక్టరు జనరల్ రక్షణ మంత్రిత్వశాఖ, ఎఫ్ బ్లాకు, న్యూఢిల్లీకి వారి దరఖాస్తు ఫారాలు తెప్పించుకొనవచ్చును-

ఈ విషయాలు రక్షణ మంత్రిత్వశాఖ నేడొక పత్రికా ప్రకటనలో వెల్లడిచేసింది.

ఇత్తడి విగ్రహం చోరి

నలందా మ్యూజియంలో

న్యూఢిల్లీ, జూన్ 17

నలందా మ్యూజియంనుంచి 1962 మార్చిలో దొంగిలించిన బుద్ధుని ఇత్తడి విగ్రహం తిరిగి దొరకడానికి సమాచారం యిచ్చి సహాయపడినందుకు కలకత్తాలోని ఇండియన్ మ్యూజియం ఉద్యోగి శ్రీ యస్. యన్. సమంతాకు 125 రూపాయలు నగదు బహుమతి యిచ్చారు. కలకత్తాలోని పురావస్తు వ్యాపారి శ్రీ సి. యల్. నొవర్ ఖాగిడ్డంగిలో 1963జూన్‌లో దొరికింది.

రైలుమార్గాల భద్రత

న్యూఢిల్లీ జూన్ 17

1965మార్చి ఆఖరునాటికి 2,500 కిలోమీటర్ల రైలుమార్గాన్నిజాయింట్లు సరిచేయడంద్వారా బాగుచేయడానికి రైల్వేశాఖ తలపెట్టింది. ఇకముందు సాలుకు 3200కిలోమీటర్ల మార్గాన్ని అవిధంగా బాగుచేయాలని నిర్ణయించారు. రైల్వేలపై భద్రత విషయంలో కుంజ్రూ సంఘం చేసిన సిఫార్సులలో అదొకటి.

కరపత్రం ప్రతుల జప్తు

హైదరాబాదు, జూన్ 17

"సెల్ ఫిటర్మినేషన్ ఫర్ హంగరీ. అన్ ఎపీల్ టు ది ఫ్రీ వరల్డు" అనే కరపత్రం ప్రతులను జప్తుచేసుకుంటూ భారత ప్రభుత్వంచేసిన ఉత్తర్వు ఆంధ్రప్రదేశ్ గెజెటులో పునర్ముద్రించబడుతున్నది. ఈ కరపత్రాన్ని శ్రీరామస్వరూప్. న్యూఢిల్లీలోని పబ్లిసిటీ లిటరేచర్ నిమిత్తం, న్యూఢిల్లీ-3,50, జోర్బాగ్‌లోని ఆసియన్ పీపుల్స్ అంటి కమ్యూనిస్టులీగ్ ఇండియన్ చాప్టర్ సహకారంతో ప్రచురించారు. న్యూఢిల్లీలోని రాక్సీ ప్రెస్‌లో దీనిని ముద్రించారు.

రాకపోకలు

రాష్ట్ర పబ్లిక్ వర్క్స్‌శాఖా మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి న్యూఢిల్లీనుంచి జూన్ 21 వ తేదీనకానీ లేక 22 వ తేదీనకానీ విమానంలో హైదరాబాదుకు తిరిగివస్తారు. ఆయన శ్రీనగర్ పర్యటన కార్యక్రమంరద్దుపరచబడింది.

ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి జూన్ 19 వ తేదీన విమానంలో హైదరాబాదునుంచి ఢిల్లీ వెళ్ళుతారు. జూన్ 20వ తేదీన నీటి వనరుల వ్యవహారాలపై జరిగే ముఖ్య మంత్రుల సమావేశంలో పాల్గొని మర్నాడు రాజధానికి తిరిగివస్తారు.

రాష్ట్ర ఆర్థికమంత్రి డాక్టరు ఎం. చెన్నారెడ్డి విజయవాడ వద్ద కృష్ణానదిలో కీ. శే. జవహర్ లాల్ చితాభస్మాన్ని ఈనెల 8 వ తేదీన నిమజ్జికరించారు.

చంద్రుని చేరగలంతనిడివైన రోడ్లుగల జర్మనీ

న్యూఢిల్లీ, జూన్ 17

నేడు ప్రపంచంలో యు.ఎస్.ఏ.కు తర్వాత మోటారుకార్లు ఎక్కువగా తయారుచేయడంలో రెండవస్థానమును పశ్చిమ జర్మనీ అలంకరించియున్నది. ప్రపంచంలోనేఎక్కువగా కార్లనెగుమతి చేయు దేశమదియే ప్రతిరోజూ దాదాపు నాల్గువేలకొత్త కార్లుఅక్కడి కర్మాగారములనుండి అమ్మకానికి బయటపడుచున్నవి, ప్రపంచములోనే రాకపోకల పరిమాణాలో పశ్చిమ జర్మనీ శిఖరాన్ని అందుకొన్నది. జర్మనీలోని బాటల అల్లికయొక్క దూరపు కొలత భూమికి-చంద్రునికి మధ్యనున్న దూరమునకు సమము.

ప్రస్తుతం ఫెడరల్ రిపబ్లిక్ పశ్చిమ బెర్లిన్‌లలో 10,200,000 మోటారు కార్లున్నవి. వీటలో 6,200,000 ప్రైవేట్ కార్లు, 1మిలియనువ్యాపారవ్యవహారాలకుపయోగించు బండ్లు, 1 మిలియనులు మోటారు సైకిళ్లు, ఇదికాక మొత్తం 870,000 కిలోమీటర్ల (అంటే 284,000 మైళ్ళు) నిడివికి రోడ్లుగల జర్మనీలోని స్వతంత్రభాగంలో శక్తి సహాయంతోపనిచేయుసైకిళ్ళు16లక్షలు గలవు. ప్రతి 1000 మందికి 119 ప్రైవేటుకార్లు, 27 మోటారు సైకిళ్లు గలవు.

ఫెడరల్ రిపబ్లికులోని మోటారు కారు పరిశ్రమకు 1968 వ సంవత్సరము ముఖ్యమైనది. ఎందుచేతనంటే ఆ సంవత్సరము 2870000 మోటారు కార్లు తయారు చేయబడినవి. వాటిలో 24 లక్షల ప్రయివేటుకార్లు వ్యాన్‌లు ఈ సంఖ్యలో దాదాపు సగం వంతు బయటిదేశముల కెగుమతి చేయబడెను ఉత్పత్తి 1962 వ సంవత్సరము కన్న 13.2 హెచ్చింది.

పైన యివ్వబడిన విషయమునుండి తెలిసేదేమిటంటే నేడు ప్రపంచంలో కార్లు తయారు చేయు దేశాలలో "యు-ఎస్-ఏ-"కు, తర్వాత రెండవ స్థానమును ఫెడరల్ రిపబ్లికు ఆలంకరించియున్నది. ఇది ప్రపంచ దేశాలన్నిటికంటె ఎక్కువగా కార్లను ఎగుమతి చేయుచున్నది. మొత్తం తయారు చేయబడిన కార్లలో 1840000 స్వదేశములోను, 1880000 విదేశాలలోను అమ్మబడెను. 1962 కన్న 811000 కార్లు ఎక్కువగా తయారుచేయబడెను 1963 లో తయారు చేయబడిన కార్లలో పాతికభాగము స్వదేశంలోను, ముప్పాతిక విదేశాలలోను అమ్మబడెను

1962 లో రిజిస్టర్ కాబడిన కొత్త కార్లసంఖ్య 1120477, 1963 లో రిజిస్టర్ కాబడిన కొత్తకార్ల సంఖ్య 1148685. పశ్చిమ జర్మనీ ఫెడరల్ రిపబ్లికులోనుండిన యావత్తు మోటారు వాహనముల సంఖ్య కూడా దాదాపు పైచెప్పినంతయే యుండియుంటుంది.

ఈ సంవత్సరం గూడా అంతమేరకు ఉత్పత్తి ఉంటుందని ఎదురుచూడబడుచున్నది- కాని 1965 వ సంవత్సరము నుండి అంత ఎక్కువ ఉత్పత్తి లేకపోవచ్చు- స్వదేశంలో లెక్కలేకుండా కార్లు అమ్మడం- మధ్యతరగతి కార్లు మాత్రం రోజుకు 4,000 వంతున ఇంకా అమ్మబడవలసియున్నవి- విదేశాలకు ఎగుమతిచేయనగు కార్ల సంఖ్యను గూడా అంతులేక పెరిగించటానికి పళ్ళమీద వీలుండదు- లెక్కల ప్రకారం 1970వ సం.నాటికి ఫెడరల్ రిపబ్లిక్ పశ్చిమ బెర్లిన్‌లో 14 మిలియన్ల మోటారువాహనాలు ఉండొచ్చును-

బాటల నిర్మాణానికి 45 వేల మిలియన్ల మార్కులు

1980 వ సం. నాటికి ఫెడరల్ రిపబ్లికులోని బాటలను దాదాపు 20 మిలియన్ల కార్లు వాడుతుంటవి- ప్రస్తుతము ఉన్న బాటల అల్లికపైన చెప్పిన రాకపోకల దాటిని భరించదు-ఇక్కడ ఇంకో విషయం జ్ఞాపకముంచుకోవలసియున్నది- రాకపోకల పరిమాణంలో 70 శాతానికి పైన ప్రాంతాల్లోనే ఉంటున్నది-ఈ శాతానికి పైన ప్రాంతాలు దాదాపుగా పట్టణాల్లోను, పారిశ్రామిక ప్రాంతాల్లోను ఉన్నవి- అందుచేతనే రోడ్ల అల్లికను విరివిచెయ్యడానికి 1980వ సంవత్సరము వరకు 45000 మిలియన్ల మార్కులు కావలసియుండునని రాకపోకల మంత్రి డాక్టరు సీలోమ్ అంచనా వేశాడు-

ప్రస్తుతము ఫెడరల్ రిపబ్లికులోని రాకపోకల మార్గములు రవాణాను భరించునట్లు మరి ఏ దేశంలో జరుగుట లేదు- అందువల్ల బాటల సంత అభివృద్ధి చేసినా సమస్య పూర్తి అయిందంటూ ఉండదు-

ఫెడరల్ రిపబ్లికు, పశ్చిమ బెర్లిన్‌లలోని బాటల మొత్తము పొడవు 870, 000 కిలోమీటర్లు (284 000 మైళ్ళు)- ఈ పొడవు భూమధ్యరేఖయొక్క చుట్టుకొలత కన్న 9 రెట్లు ఎక్కువ- భూమికి చంద్రునికి మధ్యయున్న దూరమునకు దాదాపు సమము. ప్రభుత్వ రాకపోకలకుపయోగించు బాటల 8000 కిలో మీటర్ల పొడవును లెక్కలోకి తీసుకుంటే చంద్రమండలమంత దూరముంటుంది.

పశ్చిమజర్మనీలోని బాటల తరాన్ని ఎక్కువ మేలుచేయుచున్నారు-బాటల ఉపరిభాగాన్ని కారుతోనో లేక "బిటుమన్" తోనో నిర్మించుచున్నారు- తుక్కుమీద కారుపూయునద్ధతి వదలివేయబడ్డది- ఉపరిభాగము మట్టుకు, 7 సెంటీ మీటర్ల (2 అంగుళాలు) దళపరి ఉంటుంది- బాటమీద బండ్లు జరిగిపోకుండా యుండుటకుగాను ఉపరిభాగములు దళసరిగా యున్నవట్టికి "బిటుమన్"తో పూయబడుచున్నవి- బాటలకు మంచుగడ్డలవల్ల హాని ఏర్పడును- అలా జరగకుండా దాలా జాగ్రత్తగా బాటలను గమనించెదరు- బాటలు దాలా కాలం చెడకుండా వుండాలంటే వాటి ఉపరిభాగం మంచి సర్వీసు ఇవ్వాలంటే వాటి పునాదులు గట్టిగా యు డెవలెను- ఈ విషయాన్ని గూడా జర్మన్ బాటల నిర్మాణకర్తలు అతిశ్రద్ధతో గమనించెదరు.

హిందీనగరులో కె.జి. స్కూలు

హైదరాబాదు, జూన్ 17

నిన్న శ్రీ దయానంద్ గారు గోపాలమహల్ హిందీనగరులో కిన్‌ల్యాండ్ కె-జి-స్కూలుకు ప్రారంభోత్సవము జరిపినారు- శ్రీ మదన్ మోహన్ గారు శ్రీ కిన్ మహమ్మద్ గారు ఈ సందర్భముగా ఉపన్యసించారు.

నారాయణఖేడ్ తాలూకాలో మూడు గ్రామాల చేర్పు

హైదరాబాద్, జూన్ 17

నిజామాబాద్ జిల్లాలోని నిజాంపేట, రామరెడ్డిపేట, ఖానాపూర్‌లను మెదక్ జిల్లా నారాయణఖేడ్ తాలూకాలో కలుపుతూ రాష్ట్రగవర్నర్ ఉత్తర్వువేశారు.

సర్పంచులకు 'నజర్ బంద్'

హైదరాబాద్, జూన్ 17

హైదరాబాదు జిల్లాలోనేమి, ఇతర జిల్లాలలోనేమి, పలువురు గ్రామ పంచాయత్ అధ్యక్షుల జాడలు ఎవ్వరికీ తెలియడంలేదు "వారు తమ గ్రామాల్లోలేరు" ఎక్కడున్నది భార్యలకు కూడా తెలియదు. సమితి అధ్యక్ష పదవికి పోటీచేయనున్న అభ్యర్థులు, వారికి సంబంధించిన వారు ఈ పంచాయత్ అధ్యక్షులను సురక్షిత ప్రాంతంలో "దాచి"వేసినట్టు భావించబడుతున్నది. ఎన్నికల రోజున వారు దర్శనమిస్తారు. సమితి ఎన్నికలలో వేలాదిరూపాయలు వ్యయమవుతున్నాయి కార్లలో తిరగడానికి వందలాది లీటర్ల పెట్రోలు మంచినీరులా ఖర్చుచేస్తున్నారు. దాచివేయబడ్డ గ్రామపంచాయతీ అధ్యక్షులు కోరినదికాదనకుండా వారు సమకూరుస్తున్నారు. సమితి అధ్యక్ష పదవికి ఎన్నిక కావడానికే కాకుండా జిల్లా పరిషత్తు అధ్యక్ష పదవి పొందడానికి ప్రయత్నిస్తున్న వారు కూడా ఈ అభ్యర్థుల్లో ఉన్నారు. గ్రామపంచాయతీ అధ్యక్షులను ఇలా రహస్య ప్రాంతాల్లో రోజులకొద్దీ దాచివేస్తున్నట్టు తెలంగాణాలోని పెక్కు ప్రాంతాలనుండి మాకు వార్తలు అందుతున్నాయి.

బోటు ప్రమాదంలో 19 మంది మృతి

వారణాసి, జూన్ 17

గాజిపూర్ జిల్లా గౌస్‌పూర్ గ్రామం వద్ద గంగానదిలో ఒక బోటు మునుగుటవల్ల 19 మంది మృత్యువాత పడ్డారని తలచబడుతున్నది. వీరిలో స్త్రీలు పిల్లలు ఉన్నారు. ఇప్పటివరకు 16 శవాలు దొరికాయనీ మిగతావాటికై వెదకడం జరుగుతున్నదనీ, ఈ బోటులో మొత్తం 80 మంది ఉన్నారని వీరిలో చాలామంది పాలమ్మేవారు గడ్డిఅమ్మేవారని చెప్పబడుతున్నది.

సింగరేణి కాలరీలో పేరుకు పోయిన బొగ్గునిల్వలు

వర్తకులు రవాణాచేసుకోవడానికి నిర్ణయం

హైదరాబాద్, జూన్ 17

సింగరేణి కాలరీస్‌లో విపరీతంగా పేరుకుపోయిన బొగ్గునిల్వలను రవాణా పరచుకోకపోవడంవల్ల ఏర్పడ్డ కృత్రిమపరిస్థితిని తొలగించడానికిగాను సింగరేణికాలరీల మేనేజింగ్ డైరెక్టరు శ్రీ ఎన్. కె గురుస్వామి పొగాకును పదునుచేసే పరిశ్రమకుచెందిన వర్తకులను అత్యవసరంగాసమావేశపర్చారు.

శీఘ్రతర ఉత్పత్తి ఫలితంగా ప్రస్తుతం కాలరీలలో 170,000 టన్నుల బొగ్గు పేరుకుపోయినది- వర్తకులు తమ కోటాను రవాణాచేసుకోవలసినదిగా శ్రీ గురుస్వామి విజ్ఞప్తి చేశారు. వర్తకులు రవాణా చేసుకునే ఈ పద్ధతివల్ల త్యాగన్‌ల కొరతతీరడమేకాకుండా, బొగ్గు నిల్వపడిపోవడము తొలగుతుంది.

వరపతి సౌకర్యాలను విస్తరించే సమస్య పరిశీలింపబడుతుందని కూడా శ్రీ గురుస్వామి హామీ యిచ్చారు.

ఈ అత్యవసర సమావేశానికి హాజరైనట్టి సెంట్రల్ రైల్వేకు చెందిన బొగ్గు అలాట్‌మెంట్ ఆఫీసరు శ్రీ జె. జి. రిబీరో బొగ్గును వెంటనే రవాణా చేసుకోకపోవడంవల్ల ఏర్పడే వివిధచిక్కులను చర్చించారు. బొగ్గునురవాణాచేసుకోడంలో రైల్వే పూర్తి సహకారాన్ని ఇస్తుందని శ్రీ రిబీరో హామీ యిచ్చారు.

సౌకర్యముగా చర్చించిన అనంతరము, వర్తకులు జూన్ కోటాను రవాణా చేసుకోవాలని నిర్ణయించబడినది.

ఆగస్టును డి వర్తకుల పూర్తికోటాను రవాణా చేసుకోనిచో, కాంట్రాక్టర్ మిగ్గు రద్దుచేయడానికికూడా అంగీకరించబడినది.

చైనా నాయకుల తాపత్రయం

మావో రచనలకు ప్రచారం కల్పించడానికై

న్యూఢిల్లీ, జూన్ 17

చైనాలో పొలాలలోనూ, ఫ్యాక్టరీలలోనూ, పని చురుగ్గా సాగేందుకు క్రొత్త పద్ధతి ఒకటి అమలు జరుపుతున్నారు-ఒకరుకర్తరి విషయమై శ్రద్ధ వహించే ఈ పద్ధతి కింద "అభివృద్ధి చెందిన" విభాగాలు "వెనుకబడిన" కొన్ని విభాగాల విషయమై శ్రద్ధ వహించడం జరుగుతోంది. చైనాలో ఇది క్రొత్త పద్ధతి కాదు- ఈ పద్ధతి చైనాలో 1962నుంచి ప్రజా విముక్తి సైన్యం నిర్వహించే కార్యక్రమాలలో అమలులో ఉంటూవచ్చింది-

ఇది ద్విధా ప్రయోజనకరమైంది- వెనుకబడిన వర్గాలను "పురోగామి" వర్గాలు తమ మార్గంలోకి మళ్ళించడానికి వారికి మావో మహాశయుని సిద్ధాంతాల సదా నూరిపోస్తూ ఉండడానికి మరొకవంక వెనుకబడిన వర్గాలపై గూఢచారివర్గాలు జరిపి పార్టీ పట్ల ద్వేషం విరోధం కలవారిని నిర్దాక్షిణ్యంగా అణచివేయడానికి ఈ పద్ధతి ఉపయుక్తం అవుతోంది-

కుటుంబం విచిత్ర సంఘటన ఒకటి ఇటీవల క్వెయియాంగ్ నార్మల్ కళాశాలలో జరిగినట్లు వార్తలుఅందాయి ఈపద్ధతి అమలు జరపడంమూలముగా ఎక్కువమంది విద్యార్థులు నిర్బంధంగా మావోరచనలు చదవవలసి వచ్చింది- వారందరూ 18, 19 వ శతాబ్దాలలో పశ్చిమ ఐరోపా దేశాలలో వర్ధిల్లిన సాహిత్యం అధ్యయనంచేస్తున్న విద్యార్థులు-వీరు సాహిత్యాధ్యయనంమానుకొని నిర్బంధంగా మావో రచనలు చదవవలసి వచ్చింది-

విద్యార్థులు ఇతర గ్రంథాలేవీ చదవకుండా నిరుత్సాహపరచడానికి చైనానాయకులు నానా అవస్థలూ పడుతున్నారు-

శ్రీ పి. వి. జి. రాజు ఆరోగ్యం

చండీగఢ్, జూన్ 17

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖమంత్రి శ్రీ పి. వి. జి. రాజు పరిస్థితి సంతృప్తికరంగానే ఉన్నదనీ వీరు క్రమంగా ఆరోగ్యాన్ని పుంజుకుంటున్నారనీ నేడు వెలువడిన వైద్యప్రకటన తెలుపుతున్నది.

రేపు మ॥ 12-30కు గొప్ప విడుదల

తన ప్రణయా కాంక్షలనాతడు నిర్లక్ష్య పరిచినా, అతని జీవితం విధ్వంస పతనావస్థలో ఉన్నప్పుడాదుకొని సేవించి తమ భవిష్యత్తును సురక్షితంచేసుకున్న యువతి గాథ.

బృందావన్ పిక్చర్స్:

వైనేకహూ

దర్శకత్వం: ఆత్మారాం | సంగీతం: ఎస్. డి. బర్మన్ | పాటలు: షకీల్

తా: సంజా, విశ్వజిత్, నాజ్, రెహమాన్, మన్‌మోహన్‌కృష్ణ, దుర్గాఖోటె, అనిత్ సేన్, ఓంప్రకాష్.

ప్యాలెస్ హైదరాబాద్ | మినర్వా సికింద్రాబాద్

శుక్ర, శని, ఆదివారం 4 ఆటలు:
12-30, 3-30, 6-30, 9-30.

—కపూర్‌చంద్ బ్రదర్స్ రిలీజ్.

రేపే మ॥ 2-45కు గొప్ప విడుదల

ఒడలు పులకరించే ఆమె అందాలే అతని జీవితం, కాని తల్లిపై హత్యా నేరంలో ఆమె ఎదురుసాక్షి....పోలీసు అధికారి అయిన తండ్రివల్ల, పబ్లిక్ ప్రాసిక్యూటరైన అన్న వల్ల లాభంలేదు... ఒక్కడై నిలిచి కాలచక్రంలో విషాదాన్ని ఉజ్జ్వల పునస్సమాగమం కాలించిన యువ న్యాయవాది జీవిత చిత్రణ.

శ్రీ దేవి ప్రొడక్షన్స్:

దొంగను పట్టిన దొర

నిర్మాత: తోట సుబ్బారావు | దర్శకత్వం: ఎమ్. ఎ. తిరుముగం | సంగీతం: కె. వి. మహదేవన్

తా: బి. సరోజాదేవి, ఎమ్. జి. రామచంద్రన్, ఎస్. వి. రంగారావు, కన్నాంబ, శకుంతల, ఎం. ఆర్. రాధ, నంబియార్.

ప్రభాత్ హైదరాబాద్ | రాజేశ్వర్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-45, 6-00, 9-30

పూర్ణా పిక్చర్స్ విడుదల.

EditedPrinted and Published by N. Narotham Reddy M A. for the Golkonda Publications Ltd Golkonda PrintingPress Hyderabad A.P.

మీ విలువయిన సామానును వర్షాల నుండి పూర్తిగా రక్షించుకొనుటకు

టార్పాలిన్‌లు

షాహలాల్‌జి పర్బాత్

15-2-216 మహారాజ్‌గంజ్, హైదరాబాద్ (ఫోన్: 41401) వద్ద లభించగలవు,

ఇంకా

క్రొత్త లేక పాత గోనెసంచుల క్రయవిక్రయము చేయబడును

వ్యాపారవివరముల తెలిసికొనవచ్చును.

10 వ సంయుక్త వారం!

సురేష్ ప్రొడక్షన్స్ సమర్పించు:

రాముడు - భీముడు

నిర్మాత: డి. రామానాయుడు | దర్శకత్వం: చాణక్య | సంగీతం: పెండ్యాల

తా: ఎన్. టి. రామారావు, జమున, యస్. వి. రంగారావు, రేలంగి, గిరిజ, రమణారెడ్డి, విజయలక్ష్మి, రాజనాల, సూర్యకాంతం.

సాగర్ హైదరాబాద్ | అలంకార్ సికింద్రాబాద్

ప్రతిరోజు 3 ఆటలు: 2-30, 6-00, 9-30

చివరి ఆరు నెలల్లో పండిట్ నెహ్రూ కార్యకలాపాలను, ఆయన అంతిమ యాత్ర దృశ్యాలను, త్రివేణిసంగమమందు ఆయన అస్థికల నిమజ్జన దృశ్యాలనుచేర్చి రెండు రీళ్ళు సాగర్ టాకీస్ - హైదరాబాద్‌లో చూపించబడును.

—వాణి రిలీజ్.

"ఉదయకిరణాలు"

కవితాసంకలనం ఆవిష్కరణ

అల్లూరు, జూన్ 15

యువకవయిత్రి సహకారముతో అల్లూరు యువజన కవిత్రిమండలివారు ప్రచురించిన 'ఉదయ కిరణాలు' కవితాసంకలనాన్ని మొన్న స్థానిక శ్రీ లక్ష్మీనృసింహస్వామివారి కోవెలలో లాంఛనప్రాయంగా ఆవిష్కరించారు. ఇదే సందర్భంలో మండలి నిర్వహించిన వక్తృత్వ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు కార్యదర్శి శ్రీ ఏ. సత్యనారాయణరాజు బహుమతీ ప్రదానం చేశారు.

రేడియో

శుక్రవారం, జూన్ 19
గా 1886 జ్యేష్ఠ 29

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం 6-40 అం. వా. 6-45 హై. రిలే; 6-55 సూక్తి ముక్తావళి; 7-00 తె. వా; 7-15 ప్రసార విశేషాలు; 7-20 హై. రిలే; 7-45 వయోలిన్; 8-00 అం. వా; 8-15 హై. రిలే; 8-30 హై. పలె; 9-00 సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 కార్మికులకు; 1-00 వనితావాణి; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 సమాప్తి.

సాయంత్రం: 6-00 స్థానిక ప్రకటనలు; 6-05 ప్రాం. వా; 6-15 ప్రస్తుతాంశం; 6-20 గ్రామస్థులకు; 7-00 తె. వా; 7-15 గ్రామస్థులకు; 7-30 మ. రిలే; 7-45 మ. రిలే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 అంగ్లమున; 9-25 వ్యవసాయము; 9-30 సాహిత్యసుధ; 9-45 వయోలిన్; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - ఎ

405.4 మీ (740 కిలోసై)

ఉదయం: 6-30 సుప్రభాతం; కార్యక్రమ వివరణ; 6-40 అం. వా; 6-45 లక్ష్మీవర సింహస్తోత్రం; 6-55 జరాన్-ఇ-పెరీస్; 7-00 తె. వా; 7-15 సంకీర్తనం; 7-20 గాంధీమార్గము; 7-45 జయోల్; 8-00 అం. వా; 8-15 వృందగానం; 8-30 కనకవల్లి మహాలింగం; 9-00 వాతావరణ సూచన, సమాప్తి.

మధ్యాహ్నం: 12-30 వి. రిలే; 1-00 వి. రిలే; 1-40 హిం. వా; 1-50 తె. వా; 2-00 హై. ఎ. పలె; 2-10 ఉ. వా; 2-20 హై. వి. పలె; 2-30 సమాప్తి.

సాయంత్రం: 6-05 ప్రకటనలు; 6-05 హిందీ ప్రసంగం, కథనం; 7-30 హై. వి. పలె; 7-45 మ. రిలే; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఉ. వా; 9-30 వి. రిలే; 9-45 జయోల్; 10-30 అం. వా; 10-35 వాతావరణ సూచన, సమాప్తి - జన గణ మన.

హైద్రాబాద్ - బి

476.2 మీ (630 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా; 6-45 మంగళ గానం; 7-00 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 నాదస్వరం; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై
41.90 మీ. 7160 కిలోసై

మధ్యాహ్నం: 1-00 మాదర్ నిగస్ (స్త్రీలకు); 1-30 అం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా. 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 మ. ఏ. పలె; 6-20 వాతావరణసూచన, స్థానికప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 నంజలూర్ కృష్ణమూర్తి; 7-00 తె. వా; 7-15 సంగీతమాల; 7-30 జయభేరి (రూపకం, తెలుగు); 7-45 రాధ, జయలక్ష్మి; సంగీత కచేరీ; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 అంగ్లప్రసంగం; 9-40 విరామ సంగీతం; 9-45 పాశ్చాత్య సంగీతం; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

మద్రాస్ - బి

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

ఉదయం: 6-40 అం. వా; 6-45 మంగళ గానం; 7-00 తె. వా; 7-15 సంగీతమంజరి; 7-30 నాదస్వరం; 8-00 అం. వా; 8-15 సమాప్తి.

211.3 మీ 1420 కిలోసై
41.90 మీ. 7160 కిలోసై

మధ్యాహ్నం: 1-00 మాదర్ నిగస్ (స్త్రీలకు); 1-30 అం. వా; 1-40 గీతమంజరి; 1-50 తె. వా. 2-00 సమాప్తి.

211.3 మీ (1420 కిలోసై)
60.98 మీ (4920 కిలోసై)

సాయంత్రం: 5-30 పాశ్చాత్య సంగీతం; 6-00 అం. వా; 6-05 మ. ఏ. పలె; 6-20 వాతావరణసూచన, స్థానికప్రకటనలు, వాణిజ్య వార్తలు (ఆంగ్లం); 6-30 కార్యక్రమ వివరణ (తమిళం); 6-35 నంజలూర్ కృష్ణమూర్తి; 7-00 తె. వా; 7-15 సంగీతమాల; 7-30 జయభేరి (రూపకం, తెలుగు); 7-45 రాధ, జయలక్ష్మి; సంగీత కచేరీ; 8-55 ప్రస్తుతాంశం; 9-00 అం. వా; 9-15 ఆంగ్లమున; 9-30 అంగ్లప్రసంగం; 9-40 విరామ సంగీతం; 9-45 పాశ్చాత్య సంగీతం; 10-30 అం. వా; 10-35 సమాప్తి - జన గణ మన.

రాజమండ్రి కౌన్సిల్ నుండి అధికారపక్ష సభ్యుల వాకౌట్

చైర్మన్ లెక్కపెట్టిన ఓట్లసంఖ్య సరికాదని నిరసన తెలుపుతూ

రాజమండ్రి, జూన్ 18

ఒక ప్రతిపాదనపై తీసుకొన్న ఓట్లను చైర్మన్ సరిగా లెక్కపెట్టనందుకు నిరసనగా రాజమండ్రి మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నుండి అధికార పక్షానికి చెందిన కొందరు సభ్యులు వాకౌట్ చేశారు. ఫలితంగా కోరంలేక సమావేశం వాయిదాపడింది.

రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ అర్థవంతర సమావేశం మొన్న పాయంత్రం చైర్మన్ శ్రీ ఎన్. వి. నరసింహంగారి అధ్యక్షతను జరిగింది. ప్రశ్నోత్తరాల కాలంలో వైస్ చైర్మన్ శ్రీ జి. ఎస్. బాలాజీదాసుగారు మాట్లాడుతూ, మునిసిపాలిటీ కుళాయి నీళ్ళు పెంచిన ప్రజలకు అవసరమైనంత నీరు సప్లయి చేయడం లేదనీ, సిబ్బంది చేస్తున్న అవకతవకల వల్ల, మీటరు ఛార్జీలు పెచ్చు వసూలు చేయబడు తున్నాయనీ అన్నారు. వాటర్ వర్క్సు స్కీముకు ప్రారంభోత్సవం చేసి నాలుగేండ్లు గడిచినా దాని అసుకులకు తగు చర్యలు తీసుకున్నట్లు కనిపించడంలేదనీ, అది ప్రస్తితిలోవున్నదీ వివరంగా తెలిపాలనీ అన్నారు.

కమిషనర్ దీనికి సమాధానమిస్తూ, వాటర్ స్కీముకు పెండ్లు పిలవబడ్డాయనీ, పాంకేతిక బృందం అంగీకారం వల్ల పని ప్రారంభించడం ఆలస్యమైందనీ, త్వరలోనే పని ప్రారంభించబడుతుందనీ అన్నారు.

1959 లో పాస్తవ కాయింటుర్లు ఇంత ఇంతవరకూ వేయలేదనీ, పట్టణంలో ఎంక్రిచ్ నిటీవాడు వేయవలసిన దీపాలు వెంటనే వేయాలనీ శ్రీ బాలాజీదాస్ అన్నారు. అధికారులు కౌన్సిలర్లను గౌరవించడంలేదనీ, వారి సలహాలను స్వీకరించడంలేదనీ అన్నారు.

అద్దెలారీ వారు వాటర్ వర్క్సు నుండి బండా సంకార్థుకు నీరు మోయుటకు దగ్గర దార్లను తవ్వి, చుట్టు తిరిగిపోతున్నందున పెట్రోలు ఎక్కువగా ఖర్చై మునిసిపాలిటీకి నష్టం కలుగు తోంది. దానిపై తగు చర్యతీసుకోవాలని శ్రీ షేక్ మస్తాన్ అన్నారు.

శ్రీ బేరి ముత్యాలరెడ్డి మాట్లాడుతూ, అన్నాపురం లిప్టరుసేట మునిసిపల్ మిడిల్ స్కూలువారు ఈ రోజు వరకు విద్యార్థులకు పరీక్షా పత్రాలు కట్టలేదనీ, దానివల్ల విద్యార్థులు ఇతర స్కూలులో చేరే అవకాశం వుందనీ, కమిషనర్ వెంటనే చర్య తీసుకోవాలని అన్నారు. "తగు విషయంలో జాప్యంతగదని, త్వరలో రిజల్ట్స్ కట్టేటట్లు చూడాలని శ్రీ లోయిగు లక్ష్మణరావు అన్నారు. పీఠంపేట లెట్రిన్‌లను తీసివేయాలని, ముగ్గురు కాన్సిలర్లు నోటీసు లిచ్చారు. కాయింటు ఇనస్పెక్టర్ జరిపి వాటిని తీసివేయాలని 1963 ఆగస్టులో నిర్ణయం జరిగినా ఇంతవరకూ ఎందుకు అలా జరగలేదన్ని ప్రశ్నించారు. శ్రీ కొప్పాడి లింగరాజు యిలా అన్నారు:

"ఈనాటి లంచగొండి విధానాన్ని రూపుమాపడం ఎలాగ అని ప్రయత్నించడమంటే బొప్పు గ్లాసుతో నీళ్ళు త్రాగి కొలవడం లాంటిది. పూర్వ ప్రభుత్వంలో ఏ కొద్దిశాఖలోనో లంచగొండితనం వుండేది. ప్రస్తుతం సర్వే సర్వత్రా లంచగొండితనం వ్యాపించింది. ఈదర్పణం - గోప్పులవల్ల లాభంలేదు. ఎవరికి వారు ఆత్మపరీక్ష చేసుకోవాలి. ఉపకారంచేసిన వారికి ప్రత్యుపకారం చేయడం భారతదేశంలో అనాదిగా వస్తోంది. కొన్ని అవినీతి కేసులను దుర్బుద్ధిచేయడం కష్టం నీతిపరులపైన అభాండాలువేసి నాశనం చేయబూనే ప్రమాదాన్ని కూడా జాగ్రత్తగా యెదుర్కోవాలి."

శ్రీ జి. ఎస్. కృష్ణ యిలా అన్నారు: "ఏ సమాజంలో ఆర్థికంగానూ, సాంఘికంగానూ విలువలు తక్కువగా వుంటాయో అక్కడ అవినీతి వుంటుంది. క్రమంగా మన దేశంలోకి అమెరికా విధానాలు దిగుమతి అవుతాయేమోననిపిస్తోంది. ఈనాడు తనకున్న ఆర్థికస్థాయినిబట్టి ఎలాంటి అవినీతిపనైనా గౌరవించబడుతున్నారు. మన పాలనా శాస్త్ర నిర్మాణం విలువలలో మార్పులు రావాలి. మనకు స్వేచ్ఛవచ్చాకే అవినీతి పెరిగింది. పెద్ద అవినీతిపనులను వదిలిపెట్టి చిన్నవారిపై కేసులు పెడితే ఆ చిన్నవారిమీద సానుభూతి కలుగుతుంది. ఈ అవినీతి పనులను విచారించడంలో అధికారులు తమ వర్గ అనుకూలతను చూపడం సహజం. అవినీతిని నిరోధించే అధికార్ల బృందం ఎవరో ఎవరికీ తెలియకూడదు. అవినీతి వ్యతిరేక చర్యలను రూపుమాపడానికి పోలీసు అధికార్లను కాక జుడీషియల్ అధికార్లను వేయాలి."

కమ్యూనిస్టు నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి యిలా అన్నారు:

"ఈ సమస్యలు, అధికార్లు వగైరా పాలనలు అందుచేత ఆఫీసు ఏమీ చర్య తీసుకోలేదని అన్నారు.

కొంతవాగ్వివాదం జరిగాక శ్రీ బాలాజీదాసు పాఠకమిటీని రద్దుచేయనక్కరలేదని సవరణ ప్రతిపాదించగా శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి బలపరిచారు. 11-18ఓట్లకో సవరణవీగిపోయింది.

శ్రీ వంకాయల సుబ్బారావు నూతనకమిటీ పేర్లను సూచించగా శ్రీ దాసు కొత్తకమిటీని ఇప్పుడు ఏర్పరచాలనే అంశం రిక్విజిషన్ నోటీసులోలేనందున దానిని త్రోసివుచ్చాలని పాయింటాఫ్ ఆర్డరును తీసుకురాగా చైర్మన్ త్రోసిపుచ్చారు.

విదన రిక్విజిషన్ అంశంపై ఓటింగు తీసుకోగా 18-11 ఓట్ల తేడాతో నెగ్గింది. తదనంతరం 8 సభ్యులతో కొత్త కమిటీని ఎన్నుకున్నారు.

ఇండ్లస్థలాల విషయంలో కౌన్సిల్లో తీవ్రచర్చ

రాజమండ్రి, జూన్ 14

రాజమండ్రి కోనాల నూకరాజు స్థలాన్ని ఇండ్లస్థలములుగా పంపకం చేయడానికి 1962 జూలై 31 న మున్సిపల్‌కౌన్సిల్‌లో ఒక కమిటీని నిర్ణయించడం జరిగింది. ఇంతవరకూ ఆ కమిటీ స్థలంపంపిణీ చేసి యుండలేదు. దాలా ప్యవధిపున్నప్పటికి సక్రమంగా ఆ కమిటీ ఇంత వరకు పని చేయనందున ఆకమిటీ నిరర్థకపరచుచూ కొత్త కమిటీని వేయాలని కోరుతూ పదముగ్గురు కాన్సిలర్లు ఇచ్చిన రిక్విజిషన్ నోటీసును చర్చించుటకు మొన్న సాయంత్రం రాజమండ్రి మునిసిపల్ కౌన్సిల్ చైర్మన్ శ్రీ నిడదవోలు వెంకటనరసింహంగారి అధ్యక్షతను సమావేశమైంది.

సమావేశ ప్రారంభంలో వైస్ చైర్మన్ శ్రీ జి. ఎస్. బాలాజీదాస్ మాట్లాడుతూ సంవత్సరం క్రితమే ప్లాటులను పంపకం చేయాలని కమిటీ నిర్ణయించిందని, అప్పటాలు ఎవరెవరికి ఇవ్వాలో కూడా నిర్ణయించిందని, ఆ స్థలాల పంపకం బాధ్యత అధికార్లదేనని, స్థలాల పంపకం విషయంలో కమిటీ ఏమీ చేయలేదనీ అభియోగం అక్రమమైనదనీ పాయింటాఫ్ ఆర్డరు తీసుకువచ్చారు.

చైర్మన్ దానిని నిరాకరించారు.

శ్రీ బాలాజీదాసు ఈ అంశానికి సంబంధించిన వివరాల రికార్డును కౌన్సిలు ముందుకు తెప్పించి వివరాలు తెలియచేసి ఓటింగు తీసుకోవాలని శ్రీ షేక్ మస్తాన్ అన్నారు.

శ్రీ బేరి ముత్యాలరెడ్డి మాట్లాడుతూ, అన్నాపురం లిప్టరుసేట మునిసిపల్ మిడిల్ స్కూలువారు ఈ రోజు వరకు విద్యార్థులకు పరీక్షా పత్రాలు కట్టలేదనీ, దానివల్ల విద్యార్థులు ఇతర స్కూలులో చేరే అవకాశం వుందనీ, కమిషనర్ వెంటనే చర్య తీసుకోవాలని అన్నారు. "తగు విషయంలో జాప్యంతగదని, త్వరలో రిజల్ట్స్ కట్టేటట్లు చూడాలని శ్రీ లోయిగు లక్ష్మణరావు అన్నారు. పీఠంపేట లెట్రిన్‌లను తీసివేయాలని, ముగ్గురు కాన్సిలర్లు నోటీసు లిచ్చారు. కాయింటు ఇనస్పెక్టర్ జరిపి వాటిని తీసివేయాలని 1963 ఆగస్టులో నిర్ణయం జరిగినా ఇంతవరకూ ఎందుకు అలా జరగలేదన్ని ప్రశ్నించారు. శ్రీ కొప్పాడి లింగరాజు యిలా అన్నారు:

"ఈనాటి లంచగొండి విధానాన్ని రూపుమాపడం ఎలాగ అని ప్రయత్నించడమంటే బొప్పు గ్లాసుతో నీళ్ళు త్రాగి కొలవడం లాంటిది. పూర్వ ప్రభుత్వంలో ఏ కొద్దిశాఖలోనో లంచగొండితనం వుండేది. ప్రస్తుతం సర్వే సర్వత్రా లంచగొండితనం వ్యాపించింది. ఈదర్పణం - గోప్పులవల్ల లాభంలేదు. ఎవరికి వారు ఆత్మపరీక్ష చేసుకోవాలి. ఉపకారంచేసిన వారికి ప్రత్యుపకారం చేయడం భారతదేశంలో అనాదిగా వస్తోంది. కొన్ని అవినీతి కేసులను దుర్బుద్ధిచేయడం కష్టం నీతిపరులపైన అభాండాలువేసి నాశనం చేయబూనే ప్రమాదాన్ని కూడా జాగ్రత్తగా యెదుర్కోవాలి."

శ్రీ జి. ఎస్. కృష్ణ యిలా అన్నారు: "ఏ సమాజంలో ఆర్థికంగానూ, సాంఘికంగానూ విలువలు తక్కువగా వుంటాయో అక్కడ అవినీతి వుంటుంది. క్రమంగా మన దేశంలోకి అమెరికా విధానాలు దిగుమతి అవుతాయేమోననిపిస్తోంది. ఈనాడు తనకున్న ఆర్థికస్థాయినిబట్టి ఎలాంటి అవినీతిపనైనా గౌరవించబడుతున్నారు. మన పాలనా శాస్త్ర నిర్మాణం విలువలలో మార్పులు రావాలి. మనకు స్వేచ్ఛవచ్చాకే అవినీతి పెరిగింది. పెద్ద అవినీతిపనులను వదిలిపెట్టి చిన్నవారిపై కేసులు పెడితే ఆ చిన్నవారిమీద సానుభూతి కలుగుతుంది. ఈ అవినీతి పనులను విచారించడంలో అధికారులు తమ వర్గ అనుకూలతను చూపడం సహజం. అవినీతిని నిరోధించే అధికార్ల బృందం ఎవరో ఎవరికీ తెలియకూడదు. అవినీతి వ్యతిరేక చర్యలను రూపుమాపడానికి పోలీసు అధికార్లను కాక జుడీషియల్ అధికార్లను వేయాలి."

కమ్యూనిస్టు నాయకులు శ్రీ చిట్టూరి ప్రభాకరచౌదరి



ప్రభుత్వ రంగంలో ఉక్కు-పరిశ్రమ :

పారిశ్రామిక సంబంధాల అధ్వాన్న స్థితి

రాజ్యసభ సభ్యులు, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసు నాయకులు శ్రీ పి. కె. కుమారన్ యిటీవల ప్రభుత్వరంగంలోని ఉక్కు-పరిశ్రమ కేంద్రాలలో పర్యటించి, ఆ పరిశ్రమ స్థితిగతుల్ని, పారిశ్రామిక సంబంధాల అధ్వాన్నస్థితినీ తెలియజేస్తూ యీ వ్యాసం వ్రాశారు. జూన్ 7 వ తేదీ న్యూఏజ్ పత్రికలో ప్రచురించిన వారి ఆంగ్లవ్యాసాని కిది సంక్షిప్తరూపం.

భారతదేశంవంటి వర్ధమాన దేశాలు అభివృద్ధికి ఉక్కు యెంతైనా అవసరం. ఎందుకంటే ఆధునిక ప్రపంచంలో పరిశ్రమాభివృద్ధికి యిది జీవగర్ర.

రెండవ పంచవర్షప్రణాళిక రూపొందిన ఒడిశాలో మన దేశంలోనే మొదటిసారిగా ఉక్కు కర్మాగారం నిర్మాణం ప్రారంభమైంది. 1957 మేనెలలో ప్రారంభమైంది. 1959 ఫిబ్రవరి నాల్గవతేదీ కల్లా దీనినిర్మాణం పూర్తిఅయింది. ఉక్కు యినుము ఉత్పత్తి చేయడం ప్రారంభించారు. అదేసంవత్సరం అక్టోబర్ 12 న ఉక్కు ఉత్పత్తి మొదలైంది. నవంబరు 7 వ తేదీన ఉక్కు రోలింగ్ ప్రారంభమైంది.

లక్ష్యంమేరకు ఒక్క సంవత్సరకాలంలోనే 10 లక్షల టన్నుల పూర్తిఉత్పత్తి స్థాయినందుకోగల్గిన ఉక్కు ఫ్యాక్టరీ యిది ఒకటే. 1960-61 లో యీ ఫ్యాక్టరీ యీ సంవత్సరానికి పెట్టుకొన్న లక్ష్యాన్ని 15 శాతం మించిపోయింది. ఈ ఫ్యాక్టరీలో రైలు పట్టాలు, స్లీపర్లు, క్రాసింగ్ స్లీపర్లు, రోడ్ రిట్రాలు, రౌండ్లు, బిల్లెట్లు, పొడ్రీలకు వినియోగపడే ఉక్కుయినుము తయారౌతూ వుంది. నిర్ణీత ప్రమాణాలకు అనుగుణంగా తయారుచేసిన 12500 టన్నుల రైలుపట్టాలను, యీ ఫ్యాక్టరీ సూడాన్ దేశానికి ఎగుమతి చేసింది. ఈ ఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తి శక్తిని పూరిగా 25 లక్షల టన్నులకు పెంచేటందుకు పీ ఐ జి విస్తరిస్తున్నారు.

ఈ విస్తరణ కార్యక్రమానికికూడా సోవియట్ యూనియన్ సహాయం లభిస్తోంది. ముందుముందు యీ ఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తిని 35 లక్షల టన్నులవరకు పెంచడానికి వీలవుతుందని అంచనా. ఈ ఫ్యాక్టరీనుండి పూరిగా 90 వేల టన్నులవుప పూర్తిస్థాయి లభిస్తున్నవి. ఈ పరిశ్రమ పరిసరాలలో దాదాపు ఒక లక్ష జనాభా కల్గిన పట్టణం వెలిసింది.

"ఉక్కుయుగం" అవతరణ

బ్రిటిష్ వారి సహకారంతో 1957 లో దుర్గాపూర్ ఉక్కు ఫ్యాక్టరీప్రారంభమైంది. ఇందుకయ్యే ఖర్చు 10 లక్షలదిమ్మెబుతయారయ్యే అవకాశం వుంది. 1959 సంవత్సరాంతంలో ఉత్పత్తి ప్రారంభమైంది. రైలు అవ్యాగన్లతయారు, రైలుమార్గాలకు ఉక్కు కావలసిన [illegible] ఉక్కు ఫ్యాక్టరీ ప్రారంభమైంది. ఇందుకయ్యే ఖర్చు 10 లక్షలదిమ్మెబుతయారయ్యే అవకాశం వుంది. 1959 సంవత్సరాంతంలో ఉత్పత్తి ప్రారంభమైంది. రైలు అవ్యాగన్లతయారు, రైలుమార్గాలకు అవసరమైన ఉక్కు ఉత్పత్తి ప్రారంభమైంది. ఈ ఫ్యాక్టరీ పూర్తి ఉత్పత్తి 10 లక్షల టన్నులకు పెంచడానికి ప్రణాళిక రచించారు. ఈ పరిశ్రమ విస్తరణకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానం పూర్తిగా లేని ఐ. సి. యస్, ఐ. ఏ. యస్. ఆఫీసర్లను నిర్వాహకులుగా నియమించడం తప్పని, మా అభిప్రాయం. పరిశ్రమలకు సంబంధించిన సాంకేతికార్హతలు కలవారినే, యీ పరిశ్రమలకు బాధ్యులుగా నియమించడం మంచిది.

ప్రభుత్వరంగంలోని యీ పరిశ్రమలపై ప్రజాస్వామ్యయుతమైన అజమాయిషీ నేర్పరచేటందుకు తగిన యంత్రాంగాన్ని ఏర్పాటు చేయడం అవసరం. అలాటి యంత్రాంగంలో కార్మికసంఘాలకు సరైన ప్రాతినిధ్యం వుండాలి.

ఐ. యన్. టి. యు. సి. పట్ల పక్షపాతం

ఈ రంగంపై ప్రజాస్వామిక అజమాయిషీ మాట అటుంచి, కార్మిక సంబంధాలను నైతిక క్రమబద్ధంచేసే నిర్మాణం లేకపోవడం శోచనీయంగా వుంది.

బిలాయ్‌లో ఏర్పడివున్న ఐ. యన్. టి. యు. సి. యూనియన్‌నే గుర్తించాలని రాష్ట్రప్రభుత్వం ఆ ఫ్యాక్టరీ మేనేజిమెంటును ఆదేశించింది. దూర్గాపూర్, దుర్గాపూర్‌లలో గూడా ఇదే పరిస్థితి. ఈ విధంగా అక్రమ పద్ధతిలో గుర్తింపు పొందిన యూనియన్లయినా సంతృప్తిగా వున్నాయా అంటే అదీ లేదు.

ప్రభుత్వరంగ పరిశ్రమ లన్నింటికీ వర్తించే విధంగా ఒకేరకమైన విధానం ఏర్పడినా అవసరం.

కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ పరిశ్రమలకు కేంద్ర కార్మిక శాఖ ఆధ్వర్యం వహించవలసిన అగత్యంగలదు. కేంద్రంలో [illegible] అవసరం. అందువల్ల కేంద్ర పనిచేసే కన్సీలియేషన్ యితర ఉక్కుగుర్లకే యీ పరిస్థితిని కొంత తక్కువపరగలదని నా అభిప్రాయం.

ఈ పరిశ్రమలలో నిర్మాణ కార్మికులకూ, నిపుణత కల్గిన, నైపుణ్యంలేని కార్మికులకూ సంబంధించిన సమస్యలు చాలా క్లిష్టంగా ఉన్నాయి. ఈ పరిశ్రమల ప్రతకాలలో పాల్గొని పనిచేసిన నిర్మాణ కార్మికులకు కేటాయించే యేర్పాట్లుచేసి, వారికే పరిశ్రమలలో పనికినియమించడం అవసరం.

పై తరగతి ఉద్యోగాలకు ప్రమోషన్ పద్ధతిని అమలు జరపడం తోపాటు, నిర్మాణపు పని వారికి గూడా కొన్ని ఉద్యోగాలు కేటాయించడం అవసరం. అఖిలభారతస్థాయిలో నిర్మాణ కాంట్రాక్టర్ల శ్రేణిని యేర్పాటుచేసి వారిని కొత్తపరిశ్రమలు నిర్మాణానికి, విస్తరణ పథకాలు అమలుకు నియమించాలి.

మన ఉక్కు పరిశ్రమ యేటా కొంత అభివృద్ధి చెందినా, యిందుకు సంబంధించిన అనేక విభాగాలలో మనమింకా వెనుకబడే వున్నాం. ఉదాహరణకు మన నౌకా నిర్మాణ పరిశ్రమకు అవసరమైన ఉక్కు 90 శాతం విదేశాలనుండి దిగుమతి చేసుకొంటున్నాం.

ప్రయివేటురంగం పట్ల పక్షపాతం

ఇందుకు సంబంధించిన ఒక నిర్దిష్టమైన వుదాహరణ పేర్కొంటాను.

బిలాయిలో తయారుచేసిన బొగ్గునుండి కోక్ ఉత్పత్తి చేస్తున్నారు. భారతదేశంలో మరెక్కడా లేనంత పొదుపుగా బిలాయిలో కోక్ వాడుక ఆదుగుపడి వుంది. అందుకని బిలాయి నుండి యితర పరిశ్రమలకు కోక్ సరఫరా చేయవచ్చు.

బిలాయి పరిశ్రమకు టన్నుకు 6 రూపాయలు, 71 అ చొప్పున బొగ్గుసరఫరా అవుతున్నది. ఈ బొగ్గును కోక్‌గా మార్చేటందుకు టన్నుకు ఒక్కింటికి రు 102-/అ అవుతోంది. అయినా యితర్క్కడ తయారైన కోక్ టన్నుకు రు 87 లకు చొప్పున ప్రయివేటు పరిశ్రమలకు సరఫరా చేస్తున్నారు.

ప్రభుత్వరంగాన్ని నష్టపరిచి, ప్రయివేటు రంగానికి లాభాలు సమకూర్చిపెట్టే దోపిడీ పద్ధతిగాక యిదేమిటి?

ఈ వ్యవస్థ మొత్తం గురించి సమగ్రమైన పునఃపరిశీలన యెంతైనా అవసరం.

ఉనికికో అగ్ని ప్రమాదం: ఒక బాలిక మృతి

ఉనికిరి, జూన్ 14

రణుకు కాలూకా ఉనికిరి గ్రామములో మొన్న మధ్యాహ్నం సుమారు 120 హరిజనుల యిండ్లు అగ్నికి ఆహుతి అయిపోయినవి. ఒక బాలికతూడా మంటలలో కాలిపోయి మరణించింది. ఈ అగ్నిప్రమాదములో కలుగుకొనుటకు ఇట్టి, తిమటకు తిండి, తలదాచు కొనుటకు వీలులేక కడుదిన్నపోయిన స్థితిలో వున్నారు. నష్టము 80 వేల పుంటుందని అంచనా.

ఈ అగ్ని ప్రమాదానికి గ్రామస్థులు అన్న దానం చేస్తున్నారు.

నిజాంసాగర్ ప్రాజెక్టు వర్కర్సు యూనియన్ సభ

బోధన్, జూన్ 1

నిజాంసాగర్ ప్రాజెక్టు వర్కర్స్ యూనియన్ ప్రథమమహాసభ అబ్దుల్ కరీంగారి అధ్యక్షతను నిజామాబాదులో టౌనుహాలు మైదానంలో ఈ నెల 10 వ తేదీన జరిగింది. మెయ్యిమంది వర్కర్స్‌కు సంబంధించిన వివిధ సెక్షనులనుండి 120 మంది ప్రతినిధులు మహాసభలో పాల్గొన్నారు.

మహాసభను రాష్ట్రట్రేడ్‌యూనియన్ నాయకులు డాక్టర్ రామహద్దార్‌గారు ప్రారంభిస్తూ కార్మికులు న్యాయమైన హక్కులకొరకు ఎలా పోరాడటం తప్పనిసరి అవుతున్నదో వివరించారు. తరువాత శ్రీసేమూరి బాలయ్య, శ్రీ జమీల్‌గారలు యూనియన్ నిర్మాణ సమస్యలను గురించి మాట్లాడినారు.

ఈ దిగువనారితో సంఘాన్ని స్థాపించుకొన్నారు.

అధ్యక్షులు శ్రీ జమీల్, ప్రధాన కార్యదర్శి శ్రీ సేమూరి బాలయ్య, ఉపాధ్యక్షులు శ్రీ ఏసు రత్న, శ్రీ యం. ఏ. గఫూర్, కార్యదర్శులు శ్రీ వి. నారాయణ, శ్రీ యం. సయ్యద్, శ్రీ వుసేన్ ఖాన్, కోశాధికారి డాక్టర్ కాశ హనుమంతరావు. మరో 12 మంది సభ్యులు కార్మికులందరినీ పర్మినెంటు చేయాలనీ, పే కమిషన్ సిఫారసుల ప్రకారం వేతనం పెంచాలనీ ఎప్రెంటిస్సుకు సైకిళ్ళు, కార్మికులకు దుస్తులు యిస్తూండాలనీ, ప్రతినెలా 1 వ తేదీకి జీతాలు అట్యాదా చేయాలనీ, జీతావిచ్చటంలో హాలీ పద్ధతిని రద్దుచేయాలనీ, సర్వీసును రిజిష్టరులో సమోదు చేయించి కిరాణాలు యిస్తూండాలనీ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు.

నెహరూ మరణానికి సంతాపం తెలుపుతూ కొంత తీర్మానం ఆమోదించారు. (ని. వి.)

ముమ్మిడివరం ప్రాంత వ్యవసాయ కార్మిక సంఘ సమావేశం

ముమ్మిడివరం, జూన్ 15

తూర్పుగోదావరిజిల్లా ముమ్మిడివరం ప్రాంత వ్యవసాయ కార్మిక ప్రతినిధుల సమావేశం యీనెల 13 వ తేదీన ముమ్మిడివరంలో శ్రీ గారి కాశీదాసుగారి అధ్యక్షతను జరిగినది. వివిధప్రాంతాల ప్రతినిధులు తమ ప్రాంతాలలో కూలిరేట్లపై నివేదికలు ఇచ్చారు. సమావేశంలో తాలూకా సమితి కార్యదర్శి శ్రీ చింతవల్లి కృష్ణమూర్తి వ్యవసాయకార్మికుల సమస్యలపైన సంఘనిర్మాణ అవశ్యకతపైమాట్లాడారు. పట్టణ కమిటీకార్యదర్శి శ్రీ పెన్మత్స వెంకటకృష్ణంరాజుగారు తక్షణం కార్మికసంఘం తీసుకోవలసిన కార్యక్రమంపై మాట్లాడారు. గత సంవత్సరం జరిగిన రైతు వ్యవసాయ కార్మిక ప్రతినిధులమధ్య జరిగిన ఒప్పందాన్ని ఈ ప్రాంతమంతటా అమలు జరిపించాలని, 5 శేర్ల ధాన్యం రోజుకూలిగా పాటించాలని, దానికొరకు ప్రాంతీయ సమావేశాలు జరుపుటకు కార్యక్రమం తీసుకొన్నారు. సమావేశమునకు 50 మంది ప్రతినిధులు హాజరయ్యారు.

కొరుటూరు

పశ్చిమ గోదావరిజిల్లా పోలవరం ట్రాకులో కొరుటూరు పంచాయతీ అధ్యక్షులుగా శ్రీమతి గుబ్బలపల్లి మంగతాయారు (కమ్యూనిస్టు) గారు ఎన్నికైనారు. ఉపాధ్యక్షులుగా శ్రీ తెలిపేటి రామిరెడ్డి ఏకగ్రీవముగా ఎన్నికైనారు.

పోలవరం ట్రాకులో కోంరుకోట పంచాయతికి తాలూకా కమ్యూనిస్టు నాయకులు పూనెం చిన్నకన్నయ్య అధ్యక్షులుగా ఎన్నికైనారు.

ఇటికలకోట పంచాయతికి శ్రీ జారం నంకుమదొర అధ్యక్షులుగా ఎన్నికైనారు. వీరు కమ్యూనిస్టుపార్టీ సభ్యులు.

భారత భారీ పరిశ్రమాభివృద్ధికి సోవియట్ రష్యా సహాయం

హరిద్వార్‌లో నెలకొల్పబడే భారీ విద్యుత్‌పరికరాల కర్మాగారానికి సోవియెట్ సాధన సామాగ్రిని సమకూర్చే ఒప్పందం మీద త్వరలోనే సోవియట్-భారత ప్రభుత్వాల సంతకాలు జరగనున్నాయి. ఆ సందర్భంలో భారతదేశపు భారీ పరిశ్రమాభివృద్ధికి సోవియట్ [illegible] ఎక్కువ చేస్తుంది.

ఏ దేశమైనాసరే ఆర్థికంగా పురోగమించాలంటే, భారీపరిశ్రమలను అభివృద్ధి చేయడం అత్యవసరం. భారతదేశం తన స్వంత భారీ పరిశ్రమలను నెలకొల్పుకునే ఉద్యమాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది. అభివృద్ధిచెందే జాతీయ ఆర్థిక వ్యవస్థయోక్క అన్ని కాలాలకూ అది తప్పనిసరిగా అవసరం.

సోవియట్ యూనియన్ విశిష్ట ఆర్థిక సాంకేతిక సహకారాన్ని స్వీకరించి మొట్ట మొదటి అనేకరంగాలలో భారతదేశం ఒకటి. ఈరెండు దేశాల మధ్య నెలకొన్న ఆ సహకారం అతి యేటికాయేటి అభివృద్ధిచెందుతోంది. దాని పరిణామాలు అంతకంతకు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

ప్రస్తుతం సోవియట్ యూనియన్ భారత దేశానికి రెండు కొంటి పెద్ద పారిశ్రామిక తదితర సంస్థలను నెలకొల్పడంలో సహాయం చేస్తోంది. అవన్నీ కూడ దేశపు ఆర్థిక వ్యవస్థలో ముఖ్యభాగాలైన ఇనుము, ఉక్కు, ఇంజనీరింగు, బొగ్గు, నూనె, విద్యుచ్ఛక్తి మందులు మొదలైన పరిశ్రమలకు సంబంధించినవే. సోవియట్ యూనియన్ సహాయంతో నిర్మింపబడిన, నిర్మింపబడుతున్న యీ సంస్థలు భారతదేశానికి సాలుకి 25 లక్షల టన్నుల ఉక్కును, 60 లక్షల టన్నుల నూనె పదార్థాలను, 1.25 లక్షల టన్నుల ఆధునిక యంత్ర పరికరాలను 27 లక్షల కిలోవాట్ల విద్యుత్శక్తిని సమకూర్చి పెట్టగలవు. 1.25 లక్షల రిఫ్రాక్టరీలను, 27 లక్షల బొగ్గును సమకూర్చి పెట్టగలవు. సోవియటు సహాయంతో నిర్మింపబడుతున్న విద్యుచ్ఛక్తి యంత్రాలు మొత్తం 2535 మెగావాట్ల విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేస్తాయి. మూడవ పంచవర్ష ప్రణాళికలో ఉత్పత్తిచేయ తలపెట్టిన విద్యుచ్ఛక్తిలో ఇది 35 శాతం అవుతుంది. అందుకోసం నెలకొల్పబడే పెద్ద పారిశ్రామికసంస్థల్లో అరు అవ్వడే పని చేస్తున్నాయి.

ఈ ప్రాజెక్టులకు కావలసిన యంత్రాలను యంత్ర పరికరాలను భారతదేశానికి చేరవేయడానికి, సోవియట్ నిపుణులు భారత దేశం వచ్చి వెళ్ళడానికి, సోవియట్ యూనియన్‌లో భారతీయ నిపుణుల తర్ఫీదు చేయడానికి అవసరమయ్యే అప్పులకుగాను సోవియట్ యూనియన్ 3.8 బిలియన్ రూబుళ్ళను దీర్ఘకాల వాయిదా పద్ధతిని అప్పుగా ఇస్తుంది. అ అప్పులపై 12 సంవత్సరాలలో తీర్చవచ్చును. వడ్డీ 2½ శాతం మాత్రమే. భారత దేశం సంప్రదాయ సిద్ధంగా ఎగుమతిచేసే సరకుల రూపంలోనే ఆ అప్పులు తీర్చవచ్చును. ఇది భారత ఆర్థిక వ్యవస్థకు ఏ విధమైన సమస్యలు తెచ్చిపెట్టదు. భారత దేశానికున్న విదేశ కరెన్సీ నిల్వలను ఏమీ దెబ్బకొట్టదు. పైగా భారత సరుకులకు విదేశీ మార్కెట్టును కల్పించుకొనుటకు ఇట్టి, తిమటకు తిండి, తలదాచు కొనుటకు వీలులేక కడుదిన్నపోయిన స్థితిలో వున్నారు. నష్టము 80 వేల పుంటుందని అంతనా.

ఈ అగ్ని ప్రమాదానికి గ్రామస్థులు అన్న దానం చేస్తున్నారు.

నికరాదాయవర్గాల నిజవేతనాలు

నానాటికి దిగజారుతున్నట్లు రిజర్వుబ్యాంక్ పరిశీలనలో వెల్లడి

1961-61 సంవత్సరాల మధ్య నికరాదాయాలు పోందేవారికి డబ్బు రూపంలో వచ్చే ఆదాయం, నిజవేతనం పరిస్థితిగురించి రిజర్వుబ్యాంకు ఆఫ్ ఇండియా పత్రిక యీ సంవత్సరం ఏప్రిల్ మాసంలో ఒక అధ్యయన వ్యాసాన్ని ప్రకటించింది. ఆ వ్యాసంలో యీ దిగువ అంశాలున్నవి.

"మొట్టమొదటి పంచవర్షప్రణాళిక ప్రారంభమయ్యేనాటికే నికరాదాయాలు గల పనివారికి ద్రవ్యరూపేణా ముట్టే మొత్తాల పరిస్థితి కొంత మెరుగైంది. అయితే 1958 నాటికానాటి యీ వేతనాల స్థాయి, యుద్ధపూర్వపు స్థాయికి చేరుకోలేదు. అప్పటికి జీవన వ్యయం పెరుగుదలకంటే గూడా కొద్దిపాటిగా హెచ్చు వేతనాలే లభించడానికి అవకాశం ఏర్పడింది.

ధరల పరిస్థితి రెండవ ప్రణాళిక కాలంలో కంటే మొదటి ప్రణాళిక కాలంలోనే కొంత మెరుగుగా వుండింది. ఫ్యాక్టరీ కార్మికుల వేతనాలలో 15 శాతం, గని కార్మికుల వేతనాల్లో 43 శాతం, పెరుగుదల ఆ దశలో కన్పించింది.

రెండవ ప్రణాళిక కాలంలోగూడా ద్రవ్యరూపేణా వేతనాల్పెరిగి కొంత పెరుగుదల కన్పిస్తూనేవుంది, అయితే 1961 నాటి వినిమయ వస్తువుల ధరల సూచి 138 పాయింట్లకు చేరింది. ఫలితంగా నిజ వేతనాల స్థాయి దిగజారింది.

ధరల కంట్రోల్ అవసరం

నిజ వేతనాల స్థాయి పడిపోతుండటం వల్ల, వినిమయ వస్తువుల ధరలను అదుపులో పెట్టవలసిన అవసరం ఎంత వుందో బోధపడ్తోంది. ఇందుకోసం పారిశ్రామిక ప్రాంతాలన్నింటిలోనూ, చౌక దుకాణాల నేర్పాటు చేయడంవంటి చర్యలు అవసరం.

ప్రస్తుత ధరల స్థాయి మేరకే జాతీయాదాయం పెరిగాయి.

1951-61 లమధ్య ఫ్యాక్టరీల ఆదాయంలో కార్మికుల వాటా 46 శాతం నుండి 42 శాతానికి దిగిపోయింది.

ఇందువల్ల తేలే అంశాలు మూడు : అవే మంటే,

1. 1951 నుండి కార్మికులకు లభించే తలసరి ద్రవ్యరూపమైన వేతనాలలో మొత్తంపైన పెరుగుదలవున్నా, సంవత్సరం-సంవత్సరానికి ఎగుడు దిగుడు స్థితి వ్యక్తమౌతూవుంది.

2. రెండవ ప్రణాళిక కాలంలో నిజ వేతనాలు పడిపోయాయి.

3. 1959-60 నాటికి ఫ్యాక్టరీ కార్మికుల్లో 43 శాతం రోజుకు రు. 3 లు గాని, అంతకంటే తక్కువ వేతనంగాని పొందుతున్నారు. ఈ పరిస్థితి అంతటి దృష్ట్యా నిర్దిష్టమైన వేతన విధానం రూపొందించటం ఎంతైనా అవసరం.

"న్యూఏజ్"

చినఓగిరాల యువజన విద్యార్థి సంఘం

చినఓగిరాల, జూన్ 12

చినఓగిరాల యువజన, విద్యార్థి సంఘ ప్రారంభోత్సవం మొన్న శ్రీ బండి వెంకటకృష్ణయ్యగారి అధ్యక్షతను జరిగింది.

మొదట సంఘ అధ్యక్షులు శ్రీ మిక్కినేని రాధాకృష్ణారావు సంఘ ఆశయములను తెలియజేస్తూ రెండు మాసముల నుండి జరిగిన పనిని వివరించారు.

తరువాత ఉయ్యూరు శ్రీ వెల్లంకి పూర్ణచంద్రరావు (బి. డి. ఓ) సంఘం చేసిన పనులకు తమ సంతోషాన్ని తెలియజేస్తూ, తాము చేయగలిగిన సహాయాన్ని చేయగలమని తెలియజేశారు.

తరువాత అవనూరుజిల్లా పరిషత్ హయ్యర్ సెకండరీ స్కూలు ప్రధానోపాధ్యాయులు శ్రీ మారెళ్ళ సుబ్బారావు మాట్లాడారు.

ఆటుసిమ్మటనంచు సహాయ కార్యదర్శి శ్రీ కడియాల పరమకామయ్య వందనసమర్పణ జరిగిన తరువాత, కాటూరు ఆదర్శ యువక నాట్యమండలి వారిచే ప్రెసిడెంటు వట్టయ్య నాటకం, చినఓగిరాల యువజన విద్యార్థి నాట్యమండలి వారిచే ఆడది నాటక ప్రదర్శనంతో సమావేశం ముగిసింది.

చిరుతపూడి

తూర్పు గోదావరిజిల్లా పుల్లేటికుర్రు పంచాయతి సమితి అధ్యక్షులు శ్రీ దారపురెడ్డి వెంకట్రామారావు తమ స్వగ్రామమైన చిరుతపూడి పంచాయతీకి అధ్యక్షులుగా పోటీచేసి ఓడిపోయినట్లు ఈనెల 12 వ తేదీ 'ఏకాలాంధ్ర'లో సమాచారం ఇచ్చబడింది. అది సరికాదని తర్వాత వచ్చినవార్తలు తెలిపాయి. శ్రీ రామారావుగారు అధ్యక్షపదవికి అసలు పోటీ చెయ్యలేదని, పంచాయతీ సభ్యుడుగా పోటీలేకుండానే ఎన్నికయారని తెలిసింది.

జెకోస్లావాకియా ఆర్థికాభివృద్ధి

1945 లో దేశం విముక్తి పొందినప్పటినుండి జెకోస్లావాకియా సామాజిక వ్యవస్థ నెలకొల్పబడి, యుద్ధంలో నష్టపడిన ఆర్థికరంగాన్ని పునర్నిర్మాణం చేసి, ఆర్థిక పునర్నిర్మాణమూ, నిర్మాణమూ కొనసాగే చింది. నిరుద్యోగంతొలగింపబడింది. దేశంలోఉత్పత్తి యుద్ధానికి పూర్వపు స్థాయికంటె నాలుగురెట్లు పెరిగింది.

జెకోస్లావాక్ సామ్యవాద రిపబ్లిక్ ప్రపంచంలో బాగా అభివృద్ధిపొందిన పారిశ్రామిక దేశాలలో ఒకటయి ప్రజల జీవనప్రమాణం అత్యున్నతస్థాయికి వచ్చింది. 1958 తరువాత గడచిన 5 సంవత్సరాలలో పారిశ్రామికోత్పత్తి 122 శాతం పెరిగింది. జాతీయాదాయం 67 శాతం ఎక్కువై పాలుకు 17000 కోట్ల పౌనుకు మించింది. అనేక కొత్త ఫ్యాక్టరీలు, విద్యుత్ కేంద్రాలు, గనులు మొదలైనవి అవతరించాయి.

జెకోస్లోవాకియా తలసరి బొగ్గుపుట్టత్తిలో ప్రపంచంలో అగ్రస్థానాన్ని సంపాదించింది. తలసరి ఉక్కు పుట్టత్తిలో అమెరికా బ్రిటన్‌లను దాటిపోయింది. యంత్ర పరికరాల ఉత్పత్తిలో ప్రపంచంలో దానిది మూడవస్థానం.

జూన్ మాలీ

వస్తువుల వాడకం కూడా బాగా ఎక్కువైంది. అది యుద్ధానికి పూర్వంకంటే 75 శాతం పెరిగింది. ప్రభుత్వం, విద్య, ఆరోగ్యరక్షణ, సాంఘికసంక్షేమం - వీటికి వాడబడ్డ ఖర్చు పెరుగుతూంది. ప్రజల వాస్తవ ఆదాయంలో 28 శాతం సాంఘిక నిధులనుండి వస్తూంది.

అయితే గడచిన కొద్ది సంవత్సరాలలో జెకోస్లావాక్ ఆర్థికరంగంలో కొన్ని సమస్యలు ఉత్పన్నమయాయి. ఆర్థిక విస్తృతాభివృద్ధి నేటిజెకోస్లావాక్ ఆర్థికస్థాయికి అనుగుణంగా వుండడంలేదు: మూలాధారాలకూ అవసరాలకూ మధ్య దాంట వ్యత్యాసం ఏర్పడింది: ప్లానింగు నిర్వహణ తగిన స్థాయిని చేయకోలేదు.

విస్తృతాభివృద్ధి అంటేఏమిటో చూడండి. ఉదాహరణకు, ఉత్పత్తిలో పెదుగుదల ప్రధానంగా కార్మికుల సంఖ్యను ఎక్కువచేయడం ద్వారానూ, కొత్త కర్మాగారాలు నిర్మించడం ద్వారానూ సాధించబడుతూంది: బొగ్గు ఉత్పత్తిని ఎక్కువచేయడం పట్ల ఎక్కువ శ్రద్ధ వహించబడుతూందేగాని దానిని పొదుపుగా వినియోగించడం పట్ల శ్రద్ధవహించడం లేదు. ఇందువల్ల ఆర్థిక ప్రమోజనం తగినంతగా సాధింపబడడం లేదు. అమెరికాలో విస్తృత నిర్మాణ పరిశ్రమనూ, రవాణానూ సూచికగా తీసుకుంటే (100 పాయింట్లయితే చెకోస్లావాక్ పరిశ్రమలో క్రమ ఉత్పాదన శక్తి 40 పాయింట్లున్నది.

ఈ విధమైన ఆర్థికాభివృద్ధివల్ల మూలాధారాలూ అవసరాలకూ మధ్య వ్యత్యాసం పెరుగుతూ వస్తుంది. చెకోస్లోవాకియాలో దాగా అభివృద్ధి పొందిన పరిశ్రమలు నాలుగైనా తగినన్ని ముడివస్తువు సమకూడలేదు. సమస్యలు ఇయ్యడే రాయి. వ్యవసాయంలో యీ వ్యత్యాసం మరీఎక్కువైంది. వ్యవసాయ దినుసులకు దిగుమతులపై ఆధారపడవలసి వస్తూంది (దేశంలో సాగుభూమి రాలకక్కువ) పైగా అహారపదార్థాల [illegible] ఆర్థికంగా పురోగమించడానికి ఇనుపరాళ్ళ కొరత ఎక్కువ. ఇనుపరాళ్ళ ఉత్పత్తి 1960 లో 1961 లో 1962 లో [illegible]